
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
మంగళవారం 09, జులై 2024 16 పేజీలు


14వ పేజీలో...

## ఆగస్టు 15లోగా లంకా సాగర్‌కు గోదావరి జలాలు తీసుకొస్తా


**ఈ ఏడాది ఆఖరుకల్లా వేంసూరులో మరో పామాయిల్ ప్రాజెక్టు నిర్మిస్తాం : మంత్రి తుమ్మల**

# ఉమ్మడి జిల్లాకు ఐదు కార్పొరేషన్ పదవులు

**రాష్ట్ర ప్రభుత్వం ఎన్నాళ్లెన్నాళ్లని ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నేతలకు ఎట్టకేలకు జిల్లాలో ఐదు కార్పొరేషన్ పదవులు వరించాయి. రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన జీవోలో ఐదు కార్పొరేషన్లకు ఖమ్మం నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులకు చైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే మంత్రుల ఆశీస్సులు ఉన్నవారికి మాత్రమే పదవులు లభించడంతో పార్టీలో కష్టపడి పనిచేసేవారికి ప్రాధాన్యత లేనట్లయిందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పార్టీ జెండాను భుజాన వేసుకొని లాఠీ దెబ్బలు తిన్నాం. జైళ్లకు వెళ్లాం...పదవులు మాత్రం అమాత్యుల అండ ఉన్నవారికే లభించడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.**

**ఖమ్మం బ్యూరో, జులై 8, ప్రభాతవార్త:**

పదవులు పొందిన వారిలో ఒక ఇద్దరు నాయకులు పేరుకే జిల్లా అయినప్పటికీ వారు రాజదాని కేంద్రంగా చేసుకొని వ్యాపారాలు చేసుకుంటున్నారని అలాంటి వాళ్లకు కాకుండా కష్టపడి పనిచేసే కార్యకర్తలకు అవకాశం ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి పార్లమెంట్ ఎన్నికలకంటే ముందే మార్చి 15న ఈ పదవులను భర్తి చేసినప్పటికి అధికారికంగా జీవో ఇచ్చారు. అయితే పార్లమెంట్ ఎన్నికల ముందు పదవుల పందేరం వల్ల పార్టీకి నష్టం జరిగిద్దనే ఆలోచనతో ఆపేశారు. తిరిగి పార్లమెంట్ ఎన్నికలు పూర్తయిన పిమ్మట వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించారు. మధిర నియోజకవర్గం ముదిగొండ మండలానికి చెందిన రాయల నాగేశ్వరరావుకు తెలంగాణ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ పదవి, వైరాకు చెందిన నాయుడు సత్యంకు హాండీక్రాస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పదవి, వైరాకు చెందిన మరో నాయకుడు మూతి శ్రీకాంత్‌కు బిసి కోఆపరేటివ్ ఫైనాన్స్




వివరాలు 2 లో..

**కాంగ్రెస్ శ్రేణుల్లో మిశ్రమ స్పందన**

**కొనసాగిన భట్టి అధిక్యత**

# పేటలో.. కూటమి



**ఆంధ్రా ఫలితాలతో ఊపందుకున్న సమీకరణలు**

**గ్రామ స్థాయి క్యాడర్ బలోపేతానికి టీడీపీ కసరత్తు**

**పాత కాపులంతా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు**

**బీఆర్ఎస్ క్యాడర్‌పైనా కన్ను**

**పార్లమెంట్ ఎన్నికల్లో పెరిగిన బీజేపీ బలం**

**చంద్రబాబు స్థాయిలో మంతనాలు**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** కూటమి ప్రయోగం ఆంధ్రాలో అద్భుత విజయం సాధించిన క్రమంలో అదే ఊపుతో తెలంగాణాలోనూ దూసుకు పోయేందుకు పెద్ద స్థాయిలోనే వ్యూహాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. అందుకు అశ్వారావుపేట అసెంబ్లీ నియోజక వర్గంతోనే ముహూర్తపు షాట్ తీయాలను కుంటున్నారట. పెద్దపెద్ద తలకాయలు ఇప్పటికే ఇలాటి సరికొత్త రాజకీయ సమీకర ణలో తలమునకలై ఉన్నట్లు సమాచారం. 1983 నుంచీ తెలుగు దేశంలో క్రియాశీలంగా పనిచేసిన అనేకమంది సీనియర్లు అందించిన సమాచారమే ఇది. టిడిపి-బిజెపి-జనసేనలతో సంయుక్తంగా ప్రతీ గ్రామంలో ఇప్పటినుంచే బలమైన పునాదులు వేయబోతున్నారట.




8 లో..

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం,జులై 8,ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి


2వ పేజీలో...

## డయల్ యువర్ నో ఎస్పీ

**-ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో బ్రేక్**

**-పరోక్ష ఫిర్యాదులకు ప్రత్యేక పరిష్కారాలపై ఆసక్తిగా ఎదురుచూపులు**

**-పునరుద్దరించాలని వేడుకుంటున్న ఏజెన్సీ వాసులు**


16వ పేజీలో...

గత ఎస్పీ డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

# ఉమ్మడి జిల్లాకు ఐదు కార్పొరేట్ పదవులు

**(మొదటి పేజీ తరువాయి..)**

కార్పొరేషన్ పదవి లభించింది. అలాగే సత్తుపల్లికి చెందిన మువ్వా విజయ్‌బాబుకు ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, అలాగే భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పదవులు దక్కాయి. వీరు ఈ కార్పొరేషన్ పదవులలో రెండు సంవత్సరాలు పాటు కొనసాగనున్నారు.

– కాంగ్రెస్ కార్యకర్తల్లో నిరసన–

ప్రధానంగా మూతి శ్రీకాంత్ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రధాన అనచరుడు కావడంతో ఆయనకు ఈ పదవి దక్కింది. అలాగే వైరాకు చెందిన నాయుడు సత్యం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రధాన అనచరుడు కావడ విశేషం. వీరి ఇరువురు నాయకులు వైరా అయినప్పటికి హైద్రాబాద్ కేంద్రంగా వీరు వ్యాపార లావాదేవిలు కొనసాగిస్తున్నారు. పార్టీ బలోపేతానికి వీరు ఉపయోగపడే నాయకులు కాకుండా రాజదానికి పరిమితమై మంత్రుల అండదండలతో పదవులు పొందడం పట్ల కష్టపడే కార్యకర్తలకు మొండి చెయ్యి చూపినట్లయిందని కాంగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆశీస్సులతో మువ్వా విజయ్‌బాబుకు పదవి దక్కింది. అలాగే మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు పాలేరు ఆసెంబ్లీ సీటు ఆపేసి, అదే విధంగా హైకమాండ్ ఆదేశాలతో పోటి నుంచి విరమించుకున్న రాయల నాగేశ్వరరావులకు ఈ పదవులు వరించాయి. జిల్లాకు వరించిన కార్పొరేషన్ పదవుల్లో ఉప ముఖ్యమంత్రి సిఫారసుతో అధిక ప్రాధాన్యత లభించినట్లు కనిపిస్తోంది.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్‌తో కలిసి పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులను ప్రాదాన్యత ఇచ్చి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలిపారు. ధరణి భూ సమస్యలకు సంబంధించి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను కలెక్టర్ స్వీకరిస్తూ సదరు దరఖాస్తు ప్రస్తుత స్థితిగతులను ఆన్‌లైన్‌లో పరిశీలించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత తహశీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం ప్రజావాణిలో ఖమ్మం అర్బన్ మండలం ధంసలాపురం గ్రామం నుండి పాశం బ్రహ్మారెడ్డి తనకు గల సర్వేనెం.80/ఇ/1 లో 0.20కుంటలు భూమి నాలా కన్వర్షన్ చేయబడినట్లు ఇట్టి భూమి పట్టాదార్ పాస్‌పుస్తకం నుండి తొలగించబడలేదని కారణంచే రైతుబంధు స్కీం నిలుపుదల చేశారని పరిశీలించి తనకు రైతుబంధు పునరుద్ధరణ చేయాలనికోరగా తహశీల్దార్‌ను తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం ఖానాపురం నుండి భట్టునాగమణి తను ప్రైవేట్ ఆసుపత్రిలో స్టాప్‌నర్స్‌గా పనిచేస్తున్నట్లు తనకు ఖానాపురం హావేలి టేకులపల్లిలో డబుల్‌బెడ్‌రూమ్ 35వ బ్లాక్ ఎస్–5 నందు కేటాయించారన్నారు. తన భర్త తనకు తెలియకుండా అట్టి ఇంటిని అమ్మారని, కొన్నవారు తనపై దౌర్జన్యం చేస్తున్నారని తన ఇల్లు తనకు ఇప్పించాలని కోరగా తహశీల్దార్‌ను విచారించి తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం నుండి మాలోత్ బిగిని, తన ఇంటిలో అగ్నిప్రమాదం జరిగి కాలిపోయినట్లు అందులో పట్టాదారు పుస్తకాలు, విలువైన కాగితాలు కాలిపోయాయని తిరిగి పట్టాదారు పుస్తకాలు ఇప్పించగలందులకు కోరగా, తహశీల్దార్‌ను తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. నేలకొండపల్లి మండలం రాయిగూడెం నుండి మాతంగి అజయ్‌కుమార్ రేషన్ డిలర్‌షిప్ ఇప్పించగలదులకు కోరగా ఆర్డీవోను పరిశీలనకై ఆదేశించారు. తల్లాడ మండలం అన్నారుగూడెం నుండి సుంకర భద్రమ్మ, తమ గ్రామంలో సైడ్ కాల్వలు లేక విషజ్వరాలు వస్తున్నట్లు సైడ్ కాల్వల నిర్మాణానికి కోరగా జిల్లా పంచాయితి అధికారిని తగు చర్యకై కలెక్టర్ ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, విశ్రాంత ఉద్యోగులకు వృద్ధాశ్రమం కొరకు స్థలం కేటాయింపుకు కోరగా, ఆర్డీవోను కలెక్టర్ తగు చర్యకై ఆదేశించారు. కామేపల్లి నుండి కీసగాని శంకర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అక్రమ కారుణ్య నియామకాలపై చర్యలకు కోరగా, కలెక్టర్ నివేదిక సమర్పించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారిణి ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పి సిఇవో ఎస్.వినోద్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం.రాజేశ్వరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంపై కమిషనర్ సమీక్ష

**ఇంత వరకు ఎన్ని మొక్కలు నాటారు**

**ఎంత ప్రాపర్టీట్యాక్స్ వసూలు చేశారు**



**కార్పొరేషన్, జులై 8, ప్రభాతవార్త:**

వన మహోత్సవంపై అధికారులతో కమీషనర్ అభిషేక్ అగస్త్య సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వనమహోత్సవం, ప్రాపర్టీటాక్స్ కలెక్షన్, ప్రజాపాలన సహాయక కేంద్రాలు, ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్‌వెజ్ మార్కెటింగ్, మహిళా శక్తి, ప్రొటెక్షన్ ఓపెన్ ప్లాట్స్ అండ్ స్పైసెస్, ఎస్టాబ్లిష్మెంట్ ఆఫ్ వాట్ ఆఫీసర్, జిపిఎస్‌ట్రాకింగ్, అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతి గురించి, మాన్సూన్ సీజనల్ ఎఫెక్ట్, హోడింగ్స్, ఓల్డ్ బిల్డింగ్స్ మీద తీసుకుంటున్నటు వంటి జాగ్రత్తలు, ట్రాన్సర్స్ వంటి సమస్యలపై అధికారులతో సమీక్ష జరిపారు. వనమహోత్సవంలో ఎన్ని మొక్కలు నాటారు. ఏయే మొక్కలు నాటారు నాటిన మొక్కలు అన్నింటికి నీరు అందేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాపర్టీ టాక్స్ గురించి గత సంవత్సరం ఎంత కలెక్ట్ చేశారు. ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్ట్ చేయడానికి ఏ విధానాలు అనుసరించారు అనే విషయాన్ని అధికారులను అడిగారు. ప్రజా పాలన సహాయక కేంద్రాల గురించి మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమం ఎలా చేపట్టారు ఎన్ని ఫార్మ్సు వచ్చాయి ఆఫార్మ్సుని ఆన్‌లైన్ చేసిన విధానాన్ని ఆ ఫామ్స్‌ని భద్రపరిచిన విధానాన్ని సంబంధిత అధికారులతో మాట్లాడి క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఇంటిగ్రేటెడ్ వైద్యం, నాన్‌వెజ్ మార్కెట్‌లో మున్సిపల్ పరిధిలో ఎన్ని ఉన్నాయి..? ఏ మార్కెట్‌ను ఎప్పుడు కట్టారు ఏ సంవత్సరంలో కట్టారు, వాటి ప్రదేశాలు ఎక్కడెక్కడ అనేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. మహిళా శక్తి కింద ఏమి పనులు చేస్తున్నారనేది టిఎంసిని అడిగి తెలుసుకుని మీ సేవ కేంద్రాలు పుడ్‌స్టాల్స్ ఎన్ని ఏర్పాటు చేశారు. ఇంకా ఎన్నిఏర్పాటు చేయగలరు ఏఏ ప్రదేశాల్లో ఏర్పాటు చేశారనేది తెలుసుకున్నారు. వాటికి సంబంధించి ట్రైనింగ్ ఎవరు ఇస్తున్నారో అడిగి తెలుసుకోవడం జరిగింది.టౌన్ ప్లానింగ్ సిబ్బందితో ఇప్పటి వరకు ఎన్ని లే అవుట్ చేశారు వాటి వల్ల మున్సిపల్‌కి ఎన్ని ఓపెన్ ఫైల్స్ వచ్చాయి. వాటి ప్రొటెక్షన్ గురించి తీసుకుంటున్నజాగ్రత్తలు ఏమిటన్నారు. ఖమ్మంలో మొత్తం ఎన్ని ఓటింగ్‌లు ఉన్నాయి. వాటికి పర్మిషన్ ఉందా లేదా అనేది కూడా టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగారు. అంతే మున్సిపల్ పరిధిలో ఎన్నిపాత బిల్డింగ్‌లు ఉన్నాయి. ఇప్పటివరకు ఎన్ని డిస్మెంటల్ చేశారు. ఎంత మందికి నోటిసులు ఇచ్చారు. నోటిసు ఇచ్చిన తర్వాత ఎన్ని రోజులకి యాక్షన్ తీసుకుంటారు అనేది అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఏఎంసితో మాట్లాడుతూ ఎంతమంది వార్డ్ ఆఫీసర్స్ ఉన్నారు. వారు ఏ డివిజన్‌లో పనిచేస్తున్నారనేది కనుక్కోవడం జరిగింది. ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, ఏఎంసి, ఎంటమాలజిస్ట్‌తో మాట్లాడుతూ గత సంవత్సరం ఎన్ని డెంగ్యూ కేసులు వచ్చాయి. వాటికి ఏమేం జాగ్రత్తలు తీసుకున్నారా అప్పుడు డెంగ్యూ కేసులు వచ్చినప్పుడు ఏ సిబ్బంది ఏమేం పనిచేస్తారు వచ్చినటువంటి ప్రదేశంలో తీసుకున్నటువంటి జాగ్రత్తలు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సంవత్సరంలో ఎన్ని కేసులు వచ్చినవి వాటిని ఎలా ట్రాక్ చేస్తున్నారు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు.

అంతే డివిజన్‌లో ఆయిల్ బాల్స్ వేస్తున్నారా లేదా డ్రైడే ఫ్రైడే ప్రోగ్రాం చేస్తున్నారా లేదా ఫాగింగ్ చేస్తున్నారా లేదా అనే వివరాలను అడిగి తెలుసుకోవడ జరిగింది. ఫాగింగ్ మిషన్స్‌ఏమన్నా రిపేర్‌లో ఉంటే వాటిని ఈ రెండు రోజుల్లో బాగు చేయించి ఫాగింగ్ కంపల్సిరిగా జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.



# జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికబద్ధ చర్యలు చేపట్టాలి

**తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి**

**గంజాయి, మత్తు పదార్ధాల నియత్రణ పకడ్బందీగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ పోలీస్ కమీషనర్‌లతో సమావేశమైన మంత్రి తుమ్మల**

**ఖమ్మం, జులై 8, ప్రభాతవార్త:**

జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళికబద్ధ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం మంత్రి కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌లతో సమావేశమయ్యారు. జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. నగరాల్లో త్రాగునీటి కొరత తలెత్తకుండా చూడాలన్నారు. సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి, మత్తు పదార్ధాల నియంత్రణ పకడ్బందీగా చేయాలన్నారు. యువతకు మత్తు పదార్ధాలు అందించే ముఠాలను గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని మంత్రి తెలిపారు. కలెక్టరేట్‌కు వచ్చిన మంత్రికి సమస్యల పరిష్కారం కోసం ప్రజల అర్జీలు సమర్పించారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన మంత్రి వాటిని కలెక్టర్‌కు అందజేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు.

# రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రాయల

**శుభాకాంక్షలు తెలిపిన మేయర్ పునుకొల్లు నీరజ**

**కార్పొరేషన్, జులై 8, ప్రభాతవార్త:**



నగరలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ రాష్ట్రగిడ్డంగుల చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన రాయల నాగేశ్వరరావుకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు 44వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ ఉన్నారు.

# దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌కు ఎంపీ ఘన నివాళి

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**



నగరంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ప్రియతమ దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి,ముందుగా పార్లమెంట్ సభ్యులు రామ సహాయ రఘురామిరెడ్డి ముందుగా పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు పొట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మాజీ రైతు సమన్వయ కమిటి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా ఐఎన్‌టియుసి, ఓబిసి కిసాన్, సేవాదళ్, మైనారిటీ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, కొత్త సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, జిల్లా ఐఎన్‌టియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి.వై.పాషా, మాజీ కౌన్సిలర్ బెడద సత్యనారాయణ పాల్గొన్నారు.

# మైనర్ బాలికను గర్భవతి చేసిన కామాంధుడు

**- పోలీసులను ఆశ్రయించిన బాలిక కుటుంబ సభ్యులు**

*చంద్రుగొండ, జూలై 8 - ప్రభాతవార్త:* మండలంలోని దారుణం చోటు చేసుకుంది. మండల కేంద్రం పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఓ మైనర్ బాలికను గర్భవతిని చేసినట్లు విశ్వసనీయ సమాచారం. తల్లిదండ్రులు కూలి పనులు కోసం వెళ్తున్న సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న మైనర్ బాలికపై ఇంటి దగ్గరలో ఉన్న ఓ కామాంధుడు కన్నేసి ఇంట్లో జొరబడి మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి కామకోర్కెలు తీర్చుకోవడం కొన్ని నెలలుగా సాగుతున్నట్లు సమాచారం. కొన్ని రోజుల నుంచి ఆ బాలిక నీరసంగా ఉండటంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతానికి మైనర్ బాలిక రెండు నెలలు గర్భం అంటూ వైద్యులు తెలపడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురై బాలికను గట్టిగా నిలదీయగా వాళ్ల ఇంటికి దగ్గరలోని వారి సామాజిక వర్గానికి చెందిన సుమారు 25 ఏళ్ల పెళ్లికాని యువకుడు పేరును తెలుపుతూ తనకు మాయమాటలు చెప్పి బలవంతం పెట్టి మైనర్ తీరిన వెంటనే పెళ్లి చేసుకుంటానని నమ్మించి నాతో శారీరకంగా కలిసినట్లు కుటుంబ సభ్యులకు తెలిపినట్లు సమాచారం. కుటుంబ సభ్యులకు కొందరు పెద్దల ద్వారా ఆ యువకుని, అతని తల్లిదండ్రులను అడిగినట్లు తెలుస్తుంది. ఆ యువకుడు ముఖం చాటేస్తే ఆమెకి నాకు ఎలాంటి సంబంధం లేదని అంటూ తెలపడంతో చేసేదేమీ లేక కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేసినట్లు మండలంలో బహిరంగంగానే కొందరు చర్చించుకుంటున్నారు.

# తూములో ఇరుక్కుని వ్యక్తి మృతి



*మధిర,జూలై8ప్రభాతవార్త* వైరా ఏరును దాటుతున్న సమయంలో ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం అదుపుతప్పి పడిపోవడంతో నీటిప్రవాహంలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన తూములో ఇరుక్కుని ఊపిరాడక ఒకవ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన సోమవారం జరిగింది. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామానికి చెందిన బోసెట్టిరమేష్(32) అనే వ్యక్తి మధిర నుండి తిరిగి అనిగండ్లపాడుకు వెళ్ళేందుకు గాను మధిర పట్టణ శివారు మృత్యుంజయస్వామి ఆలయం సమీపంలో ఉన్న వైరా ఏరు మీదుగా ఏర్పాటుచేసిన తాత్కాలిక రహదారి మీదుగా వెళ్తున్న క్రమంలో నీటిప్రవాహంలో ద్విచక్రవాహనం అదుపుతప్పింది. ఈక్రమంలో తాత్కాలికంగా ఏర్పాటుచేసిన సిమెంట్‌తూమువద్ద పడిపోయిన రమేష్ స్పృహతప్పి ఊపిరాడక మృతిచెందినట్లు స్థానికులు గుర్తించారు. కాగా వైరా నదిలో మహాశివరాత్రికి ముందునుండి ఏటిలో మధిర-మడుపల్లి గ్రామాలకు రాకపోకలను సాగించే వాహనాల కోసం తాత్కాలికంగా రహదారిని ఏర్పాటుచేసారు. సోమవారం మధ్యాహ్నం వరకు ఏటిలో నీటిజాడ లేకపోవడంతో ఎప్పటిలాగే వాహనాలు రాకపోకలు సాగించాయి. ఊహించని రీతిలో నదిలో నీరురావడంతో మృతుడు ప్రమాదానికి గురైన ప్రాంతంలో తూము ఉన్నదన్నది గుర్తించలేకపోవడంతో ఆయన వాహనం అదుపుతప్పి పడిపోవడం, తలకు గాయం కావడంతో అక్కడేపడిపోయి ఊపిరాడక మృతిచెందినట్లు గుర్తించారు. దురదృష్టకరరీతిలో ఒకవ్యక్తి మృత్యువాతపడడం పట్ల స్థానికులు ఆవేదన వ్యక్తంచేసారు. విషయాన్ని తెలుసుకున్న మధిర పట్టణ పోలీసులు స్థానిక ఆర్‌కె ఫౌండేషన్ ప్రతినిధుల సహాయంతో మృతదేహాన్ని మధిర ప్రభుత్వ సిహెచ్‌సికి తరలించారు. కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.సంధ్య తెలిపారు.

# సత్తుపల్లిలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

*సత్తుపల్లి, జూలై 08, ప్రభాతవార్త:* ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి 75వ జన్మదిన వేడుకలు సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్‌ల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా జరుపుకున్నారు. సత్తుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన స్వర్గీయ వైఎస్ఆర్ విగ్రహనికి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లు గంగారం గ్రామంలో వైఎఆర్ విగ్రహానికి వ్యాపార వేత్త , వైఎస్ ఎంపిపి దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) తనయుడు, కాంగ్రెస్ మండల యువ నాయకుడు దాసరి మధు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన అనుచరులు కోలగడ్ల చెన్నకేశ్వరరావు, కావేటి అప్పారావు, రమేష్ అనుచరుల ఆధ్వర్యంలో సోమవారం వైఆఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి





ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం క్యాంపు కార్యాయంలో ఎమ్మెల్యే డా.మట్టా రాగమయ దయానంద్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ పధవీ కాలంలో బడుగు, బలహీన వర్గాల పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని ఆయన ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. విద్యార్థులకు మరియు వివిధ రోగాలతో బాధపడే వారికి ప్రభుత్వ పరంగా ఆయన అందించినటువంటి సేవలు మరువలేనివని ఆమె అన్నారు. వైఎస్ఆర్ చేసిన పథకాలు నేడు ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయాయని ఎమ్మెల్యే డా. రాఘమయి అన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఈమున్సిపల్ వైస్‌చైర్ ప ర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మావతి జ్యోతి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, చల్లగుండ్ల న ర్సింహారావు, కమల్‌పాషా, ఉడతనేని అప్పారావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పదం ఆవశ్యకత -ఫీజుల వసూళ్ల దోపిడిపై పోరాటం

*రఘునాథపాలెం, జులై 8, ప్రభాతవార్త:* రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి 150 మంది ప్రతినిధులతో రాష్ట్ర స్థాయిలో ఈనెల 13,14 తేదిల్లో విద్య వైజ్ఞానిక తరగతులు నిర్వహిస్తున్నామని పివైఎల్ జిల్లా అద్యక్షుడు జాటోత్ ప్రేమ్‌సింగ్ అన్నారు. రఘునాథపాలెం మండల రాంక్యతండాకు చెందిన ప్రేమ్‌సింగ్ సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. శాస్త్రీయ దృక్పధం కలిగించి యువతలో ప్రశ్నించే చైతన్యం తీసుకురావడమే దీని ఉద్దేశమని పేర్కొన్నారు. ఇష్టారాజ్యంగా చేస్తున్న ఫీజుల దోపిడి తదితర సమస్యలపై పోరాటాలు చేస్తున్నామన్నారు. బెల్ట్‌షాపులను నియంత్రించి పబ్లిక్ గేమ్స్, రైల్వేస్టేషన్ పార్కింగ్‌లో బస్టాండ్‌లలో దోపిడి అరికట్టామన్నారు. మద్యం,డ్రగ్స్ గంజాయి తదితర మత్తులో ఉన్న యువత సక్రమార్గంలో నడపాల్సి న పాలకులు ఆజ్యం పోస్తున్నారని విమర్శించారు. ఇలాంటి పోకడలకు చెక్‌పెట్టాల్సి న బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని సక్రమార్గంలో నడిపిస్తూ చైతన్యం రగిలించి దేశభక్తిని పెంపొందించాలని కోరారు. మధిరపట్నంలో ఈనెల 13, 14 తేదిల్లో నిర్వహించ తలపెట్టన రాష్ట్ర స్థాయి తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి భరత్, నగర ప్రధాన కార్యదర్శి మక్కా, రవీందర్, నాయకులు స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# పానుగంటి భౌతికకాయనికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నివాళి



*దమ్మ పేట,ఏజెన్సీ,జులై,8,ప్రభాతవార్త* ;మాజి సర్పంచ్,ఎంపిపి,కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు పానుగంటి సత్యం ఆనారోగ్యంతో ఆదివారం ఆయన స్వగృహం దమ్మపేటలో మృతి చెందారు.సోమవారం పానుగంటి బౌతికాయనికి అశ్వారావుపేట బిఆర్ఎస్ పార్టీ మాజి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరవు ఆయన పానుగంటి బౌతికకానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో సోయం వీరభద్రం,యార్లగడ్డ బాబు,శ్రీను,దారా యుగంధర్,రావుల శ్రీను,అబ్ధుల్ జిన్న,రూపరాంబాబు,రాజు.రమేష్,చిట్టిబాబు పాల్గోన్నారు.

# వేశ్యకాంతల చెరువు వద్ద మొక్కలు నాటిన ఎమ్మెల్యే



*సత్తుపల్లి, జూలై 08, ప్రభాతవార్త:* రోజు రోజుకు పెరుగుతున్న వాతావరణ కాల్యుష్యాన్ని నివారించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిక్షించుకోవవాలని ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్ పిలుపునిచ్చారు. పట్టణంలోని మున్సిపాలిటీశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వేశ్యకాంతల చెరువు వద్ద సోమవారం పలు రకాల మొక్కలను ఎమ్మెల్యే నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యమ్రంలో ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణ పరిసర ప్రాంతాల్లో సింగరేణి ప్రభావం మూలంగా వాతావరణం కాలుష్యం ఏర్పడుతుందని, ఈ కాలుష్యాన్ని నివారించడానికి మనమందరం ముందుకు వచ్చి మొక్కలు నాటాల్సి న అవసరం ఏర్పడిందని ఆమె అన్నారు. చెట్లు లేకపోవడం వల్ల సకాలంలో కురవాల్సి న వర్షాలు కురవడం లేదని, తద్వారా భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ఆమె అన్నారు. మావన మనుగడకు వాతావరణ కాలుష్యం నివారణకు మొక్కలు విరివిగా పెంచి భూ గర్భ జలాలు



పెరగడానికి మరియు మానవ మనుగడకు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి బాబు, మున్సిపల్ ఏఈ సురేష్, ఈమున్సిపల్ వైస్‌చైర్ ప ర్సన్ తోట సుజలారాణి, కౌన్సిలర్లు కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మావతి జ్యోతి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, కాంగ్రెస్ నాయకులు గాదె చెన్నారావు, జక్కుల ప్రభాకర్, ఉడతనేని అప్పారావు, తదితర కాంగ్రెస్ నాయుకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

**-ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని**

**పరిశుభ్రంగా ఉంచాలి**

**-ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు. సోమవారం హస్పిటల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏరియా ఆసుపత్రిలో రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్నారు. ముందుగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణతో మాట్లాడి హస్పిటల్‌కు సంబంధించిన సమస్యలు, ప్రజలకు నిత్యం అందించే వైద్యసదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ వార్డులో చికిత్స



పొందుతున్నవారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను వైద్యుల ద్వారా అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. చిన్న పిల్లల వార్డులో చికిత్స తీసుకుంటున్నపిల్లలను వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ కేంద్రాన్ని పర్యటించి అందులో చికిత్స పొందుతున్న డయాలసిస్ పేషెంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. 24 గంటల డయాలసిస్ సదుపాయం అందుబాటులో ఉంటున్నందుకు వారిని అభినందించారు. చెట్లు పెరిగి విద్యుత్ తీగలకు ఇబ్బంది కరంగా ఉందని తెలియజేయగా సంబంధిత అధికారులకు వెంటనే విషయాన్ని తెలియజేసి విద్యుత్ అంతరాయం కలుగకుండా ఉండాలని అధికారులకు తెలియజేశారు. ఏరియా ఆసుపత్రి వైద్యులు డా.మల్లేష్, ఆర్.ఎం రాజశేఖర్‌రెడ్డి, డా.సంతోష్, నర్సింగ్ సూపరింటెండెంట్ యశోద, సీనియర్ అసిస్టెంట్ యం.విజయ్, హస్పిటల్ సిబ్బంది, మండల నాయకులు ఎం.డీ.నవాబ్, తాళ్ళపల్లి రమేష్‌గౌడ్, భీమవరపు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఆ స్కీం వారి ఆధ్వర్యంలో లక్ష్మీపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రజలకు వైఆర్‌జీ కేర్ వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయ వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎయిడ్స్‌పై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని వైఆర్‌జీ కేర్ లింగ్ వర్కర్స్ స్కీం సూపర్‌వైజర్ కావేరి, లింక్ వర్కర్ జరీనా అన్నారు. ఎయిడ్స్ అనేది నాలుగు రకాలుగా సోకుతుందని, సురక్షితం కానీ లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, కలుషిత సూదులు, ఇంజక్షన్లు, హెచ్ఐవీ సోకిన తల్లి నుంచి జన్మనిచ్చి బిడ్డకు హెచ్ఐవీ సోకుతుందని వారు తెలిపారు.ఎయిడ్స్ వ్యాధి చాప కింద నీరులా విస్తరిస్తున్న కారణంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, 18 సంవత్సరాలు నండిన వారు ప్రతి ఏటా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్స్ రత్నకుమార్, గ్రామ సెక్రటరి కిరణ్, ఏఎన్ఎం రోషమ్మ, ఆశ రమణ, లక్ష్మి, అంగన్‌వాడీ వర్కర్స్ యంకాయమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అరుణాచల గిరిప్రదక్షణ చేయాలనుకునే భక్తులకు శుభవార్త !

**-అరుణాచలంకు ప్రత్యేక సూపర్‌లగ్జరీ ఆర్టీసీ బస్సు సౌకర్యం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : తమిళనాడులోని అరుణాచలగిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు టీఎస్‌ఆర్టీసీ భద్రాచలం డిపో శుభవార్త చెప్పింది. అరుణాచలంకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు సోమవారం భద్రాచలం డిపో అధికారులు ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. జూలై 19వ తేదీన రాత్రి 8 గంటలకు భద్రాచలం బస్టాండ్ నుంచి బయలుదేరి విజయవాడ మీదుగా శ్రీకాళహస్తి, కాణిపాకం, శ్రీపురం (గోల్డెన్ టెంపుల్)లను దర్శింపజేసి రాత్రి 10 గంటలకు అరుణాచలం చేరుతుందని తెలియజేశారు. అరుణాచలేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షణ పూర్తయిన తరువాత జూలై 21వ తేదీన సాయంత్రం 5 గంటలకు బయలుదేరి జూలై 22వ తేదీ సాయంత్రం 4 గంటలకు భద్రాచలం చేరుకుంటుందని పేర్కొన్నారు. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీగా టీఎస్‌ఆర్టీసీ అందిస్తుందని, ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి రూ.4వేలుగా సంస్థ నిర్ణయించిందన్నారు. అన్ని మెస్ చార్జీలు, బోర్డర్ ట్యాక్స్, టోల్ ట్యాక్సులు కలుపుకుని నాగులు దేవస్థానంలను కలుపుకుని టూర్ ప్యాకేజీ అందిస్తోందని అన్నారు. కావు సదుపాయాలన్ని భక్తులు వినియోగించుకోవాలని ఈ టూర్ ప్యాకేజీని సంస్థ అధికారిక వెబ్‌సైట్ టీఎస్‌ఆర్‌టీసీఆన్‌లైన్.ఇన్‌లో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చునని అన్నారు. భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెం చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని బస్టాండ్‌తో పాటు సమీప టీఎస్‌ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోను బుక్ చేసుకోవచ్చునని అన్నారు. ఈ టూర్ ప్యాకేజీకు సంబంధించి పూర్తి సమాచారం కోసం 7382856625, 7386326102 9347797952ల ఫోన్‌లను సంప్రదించాలని కోరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం ఉండాలి

చర్ల, ప్రభాతవార్త : చర్ల మండలంలోని కొయ్యూరు పీహెచ్‌సీ పరిధిలోని ఇప్పలబాడవ కాలనీలో ప్పైరిత్రం స్పేస్ (స్ప్రే చేశారు. సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఆశా కార్యకర్తలు ఇంటింటికి తిరిగి నీటి నిల్వలను పారబోసి రాపిడ్ ఫీవర్ సర్వే చేశారు. ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది కూడా బ్లీచింగ్ జల్లించడం, టీమోపాష్ మురికి కాలువలో స్ప్రే చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ హనుమంత్, హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ వేణుగోపాల్‌కృష్ణ, హెల్త్ సూపర్ వైజర్ రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ ధర్మారావు, హైమావతి, సౌజన్య, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను మండలకేంద్రమైన బూర్గంపహాడ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ బీ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బూర్గంపహాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కైపు రోసిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మందా నాగరాజు, నాయకులు భజన సతీష్, కైపు శ్రీనివాసరెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్‌రెడ్డి, భూక్యా సుగుణ, పాసికంటి మురళి, భజన ప్రసాద్, చోటే పాషా, ఆరిఫ్, పుట్టి లక్ష్మీనారాయణ, ప్రభాకర్, లక్ష్మన్, పుట్టి వెంకటేశ్వర్లు, గుండె వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద ముప్పు ఉన్న పర్ణశాలను సందర్శించిన విద్యుత్ శాఖ సీఎండీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గోదావరి వరదల వల్ల తరుచూ ముప్పుకు గురవుతున్న పర్ణశాలలోని విద్యుత్ సబ్‌స్టేషన్ టీజీ ఏఎన్‌సీడీసీఎల్ (విద్యుత్ శాఖ) సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి సోమవారం పర్ణశాలను సందర్శించి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. ఇటీవల జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ పర్ణశాలను సందర్శించిన సమయంలో గోదావరి వరదల వల్ల తరుచూ విద్యుత్ సబ్‌స్టేషన్ నీట మునుగుతుందని, దీని వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు. దీంతో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి, మండల రెవెన్యూ అధికారులతో మాట్లాడుతూ .. విద్యుత్ సబ్‌స్టేషన్‌ను తరలించేందుకు నూతన స్థలాన్ని కేటాయించాలని తెలపగా ... అందుకు స్పందించిన దుమ్ముగూడెం తహసీల్దార్ చంద్రశేఖర్ చిన్నబండిరేవు ప్రాంతంలో స్థలాన్ని కేటాయించామని ఆయన తెలిపారు. దీంతో నూతనంగా కేటాయించిన ఆ స్థలంలో విద్యుత్ సబ్‌స్టేషన్ తరలించి, పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ డీఈ శ్రీధర్‌చారి, కన్స్ట్రక్షన్ డీఈ నందయ్య, భద్రాచలం డీఈ జీవన్‌కుమార్, ఎమ్మార్పీ డీఈ రాంబాబు, స్థానిక ఏడీఈ వేణు, ఏఈ మోహన్‌రెడ్డి, పలువురు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జన్మదిన వేడుకలు దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలపరిధిలోని తూరుబాక పంచాయతీ పరిధిలోని రెడ్డిపాలెం గ్రామంలో వై.ఎస్.విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగాకేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు.రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకుని ఆయన పరిపాలనను కొనియాడారు. పేదప్రజల హృదయాల్లో నిలిచిపోయే, రైతుల రుణమాఫీ, జలయజ్ఞం, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్,రాజీవ్ ఆరోగ్య శ్రీ, 108,104 సేవలు ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్, నాయకులు గద్దం బాలాజీ, నటరాజస్వామి, తెల్లం భీమరాజు, కనుబుద్ది దేవా, కెల్లా శేఖర్, మల్లారెడ్డి, లంకా పూర్ణచంద్రరావు, గుమ్మడి శ్రీను, డింగి సందీప్‌రెడ్డి, సాయిరెడ్డి, సాంబశివరావు, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతికి వెళ్తున్న ఉపాధ్యాయుడికి ఘనసన్మానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండల పరిధిలోని అచ్యుతాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి పదోన్నతిపై పర్ణశాల పాఠశాలకు వెళ్తున్న ఉపాధ్యాయుడు ఏ.జే.ప్రభాకర్‌ను గ్రామస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు, యువత మహిళలు, పెద్ద ఎత్తున గ్రామశివారు నుంచి భజాభజంత్రీలు, బాణాసంచాల నడుమ పూలవర్షం కురిపిస్తూ ఉపాధ్యాయుడు ప్రభాకర్‌ను సాధరంగా సన్మాన వేదిక వద్దకు తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన్ని ఘనంగా శాలువాతో సన్మానించారు. విద్యార్థుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశాడని, గ్రామస్తుల ప్రేమాభిమానాలను చూడగొన్నారని, ఇటువంటి ఉపాధ్యాయులు బదిలీపై వెళ్ళడం ఎంతో బాధాకరమని ఆయన విద్యార్థులకు, పాఠశాలకు అందించిన సేవలు మరువలేనివని, పాఠశాల అభివృద్ధికి ప్రభాకర్ ఎంతో కృషి చేశారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎంఈవో ఎస్.సమ్మయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఏ.వీ.రామారావు, ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం.నాగమణి, ఎంపీపీ రేసులక్ష్మి, అచ్యుతాపురం పాఠశాల హెచ్.ఎం మేరీ కుమారి, పలువురు గ్రామపెద్దలు తెల్లం ధర్మయ్య, సోయం కామరాజు, సొందె మల్లుదొర, సోయం నర్సింహారావు, సోయం కృష్ణ, మాజీ సర్పంచ్ కృష్ణవేణి, ఉపసర్పంచ్ నాగమణి, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధే టార్గెట్ - రాష్ట్ర మంత్రులతో కూనంనేని భేటి





**కొత్తగూడెం, జూలై 8 - ప్రభాతవార్త:**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఎన్ఆర్ఈజీఎస్, డీఎంఎఫ్టఈ, సీఎస్ఆర్, సీఆర్ఆర్ తదితర పథకాల కింద రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పథకాలు, వంతెనలు, పక్కా భవనాలకు కోట్లఆది రూపాయలు నిధులు రాబట్టిన కూనంనేని మరింత వేగంతో ప్రజలకు శావ్వతంగా ఉపయోగపడే నిర్మాణాలు, అభివృద్ధి పనులపై దృష్టి సారించారు. ప్రయాణ సౌకర్యం మరింత మెరుగుపర్చేందుకు బైపాస్‌రోడ్డు నిర్మాణం కోసం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతి పత్రాలు అందించిన ఎమ్మెల్యే ఇటీవలే ఆయనను కలిసి చర్చించారు. పాల్వంచ, కొత్తగూడెం రింగ్‌రోడ్డుకు రూ.450 కోట్లు మంజూరయ్యాయని, నిధులు త్వరితగతిన విడుదల చేసి పనులు ప్రారంభించేఉ విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి కోమటిరెడ్డిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా నాయకులగూడెం నుంచి సుజాతనగర్ బ్రిడ్జివరకు ఫోర్ లైన్ రోడ్డుకు రూ.20 కోట్లు, విద్యానగర్ బైపాస్‌రోడ్డు అభివృద్ధికి రూ.30 కోట్లు, పాల్వంచ ఏపీ స్టీల్స్ నుంచి అల్లూరి సెంటర్, పినపాక పట్టినగర్ వరకు రూ.50 కోట్లతో బైపాస్‌రోడ్డు, పాతకొత్తగూడెం - విద్యానగర్ బైపాస్‌రోడ్డును కలుపుతూ కేంద్ర ప్రభుత్వం సేతుబంధం పథకంలో భాగంగా కేంద్ర నిధులు రూ.148 కోట్లతో రామవరం బ్రిడ్జి వద్ద ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి కోమటిరెడ్డి సుముఖత చేశారని త్వరలో ఈనిధులు మంజూరు చేసేందుకు చరనయలు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని రైతులు, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి కోరారు. అదే విధంగా సీతారామా ప్రాజెక్టు డిజైన్ మార్చి భద్రాద్రి జిల్లాతో పాటు కొత్తగూడెం నియోజకవర్గంలో రైతులకు నీరు అందేలా చూడాలని కోరారు. విజ్ఞప్తిపై మంత్రి స్పందించి తగు చర్యలు చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చినట్లు కూనంనేని తెలిపారు. అనంతరం నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి చర్చించారు. మంత్రుల నుంచి స్పష్టమైన హామీ లభించడంతో కూనంనేని హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు



**కొత్తగూడెం టౌన్, జూలై 8 - ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఎంఏ రజాక్ ఆధ్వర్యంలో 7హిల్స్ సూర్యాప్యాలెస్ ఎదురుగా ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంఏ రజాక్, కాసుల వెంకట్‌లు కేక్ కట్ చేశారు. అందరికీ స్వీట్లు పంచారు. ఆయన సీఎంగా ఉన్న కాలంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని పేదవాడు తలెత్తుకొనే విధంగా ఉండాలని ప్రతీ రైతు, కార్మికుడు సుఖంగా ఉండాలని పేదవారి కోసం పరితపించిన మహానేత రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ కొలికపోగు రాజేంద్రప్రసాద్, మాదా శ్రీరాములు, నర్సింగరావు, సామంతుల శంకర్, మహ్మద్ గౌస్, లాలు, పాషా, బోడా బాలు, వాగపోయిన రాము, దానియల్ జెన్ని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

**రుద్రంపూర్, జూలై 8 - ప్రభాతవార్త:**

మండలంలోని పెనగడప గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాలులర్పించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జనరల్ సెక్రటరీ గోరె బాబు, నాగరాజు, కర్ణ, కుమార్, శ్రీను, హలీం, నసీర్, శంకర్‌స్వామి, నరసింహా, వెంకటేశ్వర్లు, జలీల్, అక్బర్, హుఐస్సేన్, హమీద్, బెంజిమెన్ పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాల ఉత్తర్వులు అందించిన జెడ్పీ చైర్మన్



**కొత్తగూడెం, జూలై 8 - ప్రభాతవార్త:**

పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తూ మరణించిన వారి కుటుంబ సభ్యుల వారసులకు నష్టపరిహారం రావాల్సిన ప్రభుత్వ ఉద్యోగం కోసం ధరఖాస్తు చేసుకొని గత కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న వారికి సోమవారం కారుణ్య నియామక పత్రాలను జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అప్పగించారు. అన్ని రకాలుగా అర్హత కలిగిన అభ్యర్థులకు ఐదుగురికి తన కార్యాలయంలో ఆఫీస్ సబార్డినేట్‌నసగా నియమిస్తూ జెడ్పీ సీఈవో నియామక ఉత్తర్వులు అందించారు. మన్నె లక్ష్మీప్రసన్న (ఎంపీపీఎస్ పాపకొల్లు, జూలూరుపాడు), మీర్జా ముస్తఫా బేగ్ (సుజాతనగర్ ఎంపీడీవో కార్యాలయం), భూక్యా గంగ (పాల్వంచ జగన్నాథపురం హైస్కూల్), ఇస్నపల్లి రమణ (మణుగూరు బాలికల ఉన్నత పాఠశాల), శ్యామల స్వాతి (చర్ల మండలం సత్యనారాయణపురం హైస్కూల్)లో వీరికి పోస్టింగ్‌లు ఇచ్చారు.

## అంగన్‌వాడీల సమస్యలపై ఎమ్మెల్యేలు స్పందించాలి: సీఐటీయూ



**కొత్తగూడెం టౌన్, జూలై 8 - ప్రభాతవార్త:**

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచే విషయం పెన్షన్ విషయంపై సీఎం ఇచ్చిన హామీ ప్రకారం రూ.18 వేలు వేతనం అమలు తదితర సమస్యలపై జిల్లాలో ఉన్న ఐదుగురు ఎమ్మెల్యేలు స్పందించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు అందరూ సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఐసీడీఎస్ శాఖా మంత్రి సీతక్క రాష్ట్ర ఐసీడీఎస్ అధికారులకు లేఖలు రాసి ఒత్తిడి చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు అందరూ జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు హెల్పర్లు చేస్తున్న న్యాయమైన పోరాటానికి బహిరంగ మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ముందు సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ల వద్దకు వచ్చి పోరాటానికి మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఎమ్మెల్యేలుగా గెలిచిన తర్వాత ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పద్మ, సత్య, భూక్యా రమేష్, అనసూర్య, పుల్లమ్మ, కోసం ఆదిలక్ష్మీ, సుభద్ర, లక్ష్మీ, జ్యోతి, ఆదిలక్ష్మీలు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సు కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి వైఎస్ఆర్



**పాల్వంచ, జూలై 8 - ప్రభాతవార్త:**

పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం వారి శ్రేయస్సు కోసం నిత్యం పాటుపడిన మహోన్నత వ్యక్తి రాజశేఖర్‌రెడ్డి అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి ముతనతయ్య, కొండం వెంకన్న, ఎస్వీఆర్‌కే ఆచార్యులు, కాల్వ భాస్కర్‌రావు, కనగాల నారాయణ, సామా జనార్ధన్‌రెడినడ, కలగళ్ల నాగిరెడ్డి, చింతానాగరాజు, కాపర్తి వెంకటాచారీ, చాంద్‌పాషా, పాబోలు

## ప్రజావాణి ఆర్జీలను సకాలంలో పరిష్కరించాలి: కలెక్టర్



**కొత్తగూడెం , జూలై8 - ప్రభాతవార్త:**

ప్రజావాణిలో వచ్చిన వినతుల(ఆర్జీ)లను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వారి విజ్ఞప్తులు, సమస్యలపై సమర్పించిన ఆర్జీలను కలెక్టర్ పరిశీలించి సంబందిత అధికారులకు పంపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యాచందన, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

- సాధారణ బదలీలకు అన్ని శాఖల అధికారులు వారి సిబ్బంది దరఖాస్తులను ఈనెల 9 నుంచి 12లోగా సమర్పించాలన్నారు. సమర్పించిన దరఖాస్తులను ఈనెల 13-17 తేదీల్లో పరిశీలన చేస్తామన్నారు. అనంతరం ప్రభుత్వాల ఆదేశాల మేరకు బదలీలు చేపడతామన్నారు. సకాలంలో దరఖాస్తులను సమర్పించాలన్నారు. అధికారులు సమయపాలన పాటించాలని సూచించారు.

## బొగ్గు బ్లాకుల వేలాన్నిఆపకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తాం



**కొత్తగూడెం అర్బన్, జూలై 8 - ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల వేలం వేయడాన్ని నిరసిస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హెడ్డాఫీసే ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు సీపీఐ ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మహిళా సమాఖ్య సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా కరీష రత్నకుమారి మాట్లాడుతూ... ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణిని ఈ తెలంగాణ ప్రాంతంలో కనుమరుగు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని, సింగరేణి జోలికి వస్తే సహించేది లేదని అన్నారు. వెంటనే సింగరేణి ఏరియాలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికే అప్పగించాలని కోరారు. సింగరేణిని కాపాడుకోవడం కోసం పలు దఫాలుగా ఉద్యమాలు కొనసాగిస్తున్న ఏఐటీయూసీకి మహిళా సమాఖ్య మద్దతు ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దార్ల లక్ష్మీ, భాగ్యలక్ష్మీ, ధనలక్ష్మీ, మద్దెల విజయలక్ష్మీ, షాహిన్, షమీమ్, రేణిగుంట్ల లక్ష్మీ, జ్యోతి, శాంతి, నాగమణి, గుంటి సునీత, బుజ్జమ్మ, లావణ్య, సుజాత, రమ్య, వాణి తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు వైఖరి ఖండించిన న్యాయవాదులు




కొత్తగూడెం, జూలై 8 - (ప్రభాతవార్త): బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీసుల వైఖరిని ఖండించారు. సోమవారం జరిగిన న్యాయవాదుల సమావేశంలో భద్రాచలం పట్టణానికి చెందిన న్యాయవాది కృష్ణప్రసాద్‌పై నమోదైన కేసులో అతన్ని భౌతికంగా దాడి చేసి చేతులకు సంకెళ్ళ వేసి పోలీసులు దురుసగా ప్రవర్తించారని, భారత రాజ్యాంగం ప్రకారం అది మానవ హక్కుల ఉల్లంఘన అన్నారు. పరువుకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన పోలీసులుపై చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు అందరూ కోర్టు విధులను బహిష్కరించి నినాదాలు చేశారు. సోమవారం నల్లబ్యాడ్జీలతో విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, రవిచంద్ర, సాధిక్‌పాషా, ప్రవీణ్‌కుమార్, దూదిపాల రవికుమార్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## డీడీఆర్ఎఫ్ ప్రదర్శనను తిలకించిన జిల్లా ఎస్పీ

కొత్తగూడెం క్రైం, జూలై 8 - (ప్రభాతవార్త): రాబోయే వర్షాల దృష్ట్యా సంభవించే వరదల్లో ప్రమాదశాత్తు





చిక్కుకున్న బాధితులను రక్షించడానికి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీడీఆర్ఎఫ్) బృందం సోమవారం సుజాతనగర్‌లోని సింగభూపాలెం చెరువులో రెస్క్యూ ఆపరేషన్ డెమో ప్రోగ్రాం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు స్వయంగా తిలకించారు. డీడీఆర్ఎఫ్ బృందంలోని సభ్యులు చెరువులో మునిగిపోతున్న వ్యక్తిని రక్షించే విధానాన్ని స్వయంగా ఎస్పీ బోటులో ప్రయాణించి వీక్షించారు. ఈ బృందం సభ్యులు చేసిన ప్రదర్శనను తిలకించి ఎస్పీ వారిని ప్రత్యేకంగా అభినందించారు. బృందానికి ఇంచార్జిగా ఉన్న ఆర్ఎస్సై సుమంత్, రెస్క్యూ ప్రక్రియ మొత్తాన్ని ఎస్పీకి వివరించారు. జిల్లాలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా శిక్షణను పొందిన డీడీఆర్ఎఫ్ బృందం సిద్ధంగా ఉందని ఎస్పీ అన్నారు. మొత్తం 20 మంది సభ్యులతో ఈ డీడీఆర్ఎఫ్ బృందాన్ని తయారు చేయడం జరిగిందని అన్నారు. గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో నివసించే లోతట్టు ప్రజలను సంరక్షించడానికి ఈ బృందం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని చెప్పారు. డీఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఆపరేషన్‌ఆర్ఐ,ఎస్సై జుబేదా పాల్గొన్నారు.

## 21 కేజీల నిషేధిత గంజాయి పట్టివేత



కొత్తగూడెం క్రైం, జూలై 8 - (ప్రభాతవార్త): 21 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని కొత్తగూడెం త్రీటౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రెండు కార్లు, నాలుగు సెల్ఫోన్లను సీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై పురుషోత్తం కథనం ప్రకారం... సోమవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో త్రీటౌన్ పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా భావన బార్ అండ్ రెస్టారెంట్ వద్ద తిరుగుతుండగా ప.క్కన ఉన్న రైల్వే స్థలంలో పోలీసులను చూసి పారిపోవడానికి యత్నిస్తున్న ఏడుగురు వ్యక్తులను పట్టుకోవడం జరిగింది. అనంతరం వారి వద్దనద రెండువాహనాలను తనిఖీ చేయగా నిషేధిత గంజాయి ఉన్నట్లు తేలింది. పట్టుబడిన రెండు కార్లలో ఏడుగురు వ్యక్తులు ఈ గంజాయిని హైదరాబాద్, సిద్దిపేటలో విక్రయించడానికి తరలిస్తున్నట్లు తేలింది. వారిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందని అన్నారు.

## కిషన్‌రెడ్డికి జాతీయ కార్మిక సంఘాల అభినందనలు



కొత్తగూడెం, జూలై 8 - (ప్రభాతవార్త): హైదరాబాద్‌లో కేంద్ర బొగ్గు మంత్రి జి.కిషన్‌రెడ్డిని బీఎంఎస్, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. గత దశాబ్ద కాలంగా నైని బొగ్గు గనిలో ఉత్పత్తికి నోచుకోని గనిని మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే అడ్డంకులను తొలగించి అటవీ, పర్యావరణ అనుమతులు ఇప్పించిన కారణంగా మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందించారు. సింగరేణికి సంబంధించిన కొన్ని గనులను అటవీ, పర్యావరణ అనుమతులు సకాలంలో మంజూరు కానందున ఉత్పత్తి నోచుకోవడం లేదని, అలాంటి గనుల ఉత్పత్తికై ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో పులి రాజారెడ్డి,నడ, రమాకాంత్, సీతారామయ్య, రాజ్‌కుమార్, జనక్ ప్రసాద్, నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చా ధర్నా

జూలూరుపాడు, జూలై 8 - (ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగా రైతు రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద రూ.15 వేలు ఆర్థిక తోడ్పాటును వెంటనే అందించాలని, కౌలు రైతులకు ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి రూ.15 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదినేని సతీష్, నున్నా రమేష్, సిరిపురపు ప్రసాద్, భూక్యా రమేష్, సిరిపురపు పుల్లారావు, నిమ్మటూరి రామారావు, గోపాలరావులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి

జూలూరుపాడు, జూలై 8 - (ప్రభాతవార్త): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు. మండలంలోని పాపకొల్లు జూలూరుపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పాపకొల్లు క్రాస్‌రోడ్ వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి సీనియర్



కాంగ్రెస్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు, నవీన్ రాథోడ్, మున్నా కృష్ణయ్య, తాళ్లూరి అచ్చయ్య, అమ్మ నాయక్, సత్యనారాయణ, కనకయ్య, వెంగన్న పాలెం, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్‌రావు, ధరావత్ రాంబాబు, నర్వినేని పుల్లారావు, ఎల్లంకి చిన్న నాగేశ్వరరావు, వేల్పుల నరసింహారావులు పాల్గొన్నారు.

## పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన వ్యక్తి స్వరాజ్యరావు

జూలూరుపాడు, జూలై 8 - (ప్రభాతవార్త): పార్టీకోసం అంకితభావంతో పనిచేసిన వ్యక్తి చింతా స్వరాజ్యరావు అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. జూలూరుపాడుకు చెందిన రైతు సంఘం నాయకులు స్వరాజ్యరావు గత వారం క్రితం అనారోగ్యంతో మరణించారు. సోమవారం జూలూరుపాడులో ఆయన దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగం హేమంతరావు, సాదిక్‌పాషా, రేసు ఎల్లయ్య, భూక్యా శ్రీనివాస్, గుండెపిన్ని



వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా, ఎల్లంకి మధు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## రేపు హెడ్డాఫీస్ ముట్టడికి జేఏసీ పిలుపు



కొత్తగూడెం, జూలై 8 - (ప్రభాతవార్త): కేంద్రంలోని మోడీ ప్రభుత్వంబొగ్గు బ్లాక్‌లను వేలం వేసి ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిర్వహిస్తున్న దశలవారి ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 10వ తేదీన సింగరేణి ప్రధాన కార్యాలయం ముట్టడిస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు తెలిపారు. స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో సోమవారం జరిగిన వామపక్షాల అనుబంధ ఏఐటీయూసీ, సీఐటీయూ, ఇఫ్టూ సంఘాల ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వంగా వెంకట్, కంచర్ల జమలయ్య, వీరస్వామి, బ్రహ్మాచారి, రామారావు, భూక్యా రమేష్, చంద్రశేఖర్‌లు మాట్లాడారు. మోడీ ప్రభుత్వం జాతి సంపదపై ప్రైవేట్ కంపెనీలకు దోచిపెట్టే చర్యలకు పూనుకుంటోందని విమర్శించారు. శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం వేసి ఆ తర్వాత ఇతర బ్లాకులన్నీ ప్రైవేట్‌కు అప్పగించేందుకు కుట్రలు చేస్తోందన్నారు.

## ఎస్సై మృతికి కారణమైన వారిని తక్షణమే సర్వీస్ రిమూవల్ చేయాలి



కొత్తగూడెం అర్బన్, జూలై 8 - (ప్రభాతవార్త): అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ మృతికి కారణమైన వారిని తక్షణమే సర్వీస్ రిమూవల్ చేయాలని, కేసు సీఐడీకి అప్పగించాలని జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు పూల రవీందర్ కోరారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటా రమేష్‌తో కలిసి మాట్లాడుతూ... ఇటీవల కాలంలో అశ్వారావుపేట ఎస్సై శ్రీనివాస్ గడ్డి మందు తాగి ఆత్మహత్యా యతనం చేసుకొని మృతి చెందిన విషయం గురించి తెలియజేసి ఎస్సై శ్రీనివాస్‌ను అనేక రకాలుగా వేదింపులకు గురి చేసి కుల వివక్ష చూపుతు కుల విమర్శతో దూషించి అవమానించి ఆత్మహత్యకు పురిగొల్పిన వారిని వదిలిపెట్టవద్దని అన్నారు. వారిపై మర్డర్ కేసు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఎస్సై సతీమణికి గ్రూప్ స్థాయి ఉద్యోగం, 5 కోట్ల నష్టపరిహారం అందించాలని కోరారు.

# ఆక్రమణల్లో శిఖం భూములు

### -పదేళ్ళుగా అడ్డదిడ్డంగా సాగిన ఆక్రమణలు- నిర్లిప్తంగా వ్యవహరిస్తున్న ఇరిగేషన్‌శాఖ - నియోజకవర్గవ్యాప్తంగా సర్వేచేయాలని రైతుల డిమాండ్

మధిర,జూలై8(ప్రభాతవార్త)

మధిర నియోజకవర్గం పరిధిలో రైతాంగానికి సాగునీటిని అందించడంతో పాటు భూగర్భజలాలను పెంచుకునేందుకు ఉపయోగపడుతున్న ఏళ్ళకాలంగా ఉపయోగంలో ఉన్న చెరువులు ఆక్రమణలకు గురైపోతున్నా వాటిని పర్యవేక్షించడంతో పాటు అడ్డుకోవాల్సిన ఇరిగేషన్ అధికారులు నిర్లిప్తంగా వ్యవహరించడం విమర్శలకు తావిచ్చేదిగా మారుతోంది. మధిర నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలల పరిధిలో ఉన్న పెద్దచెరువులు గొలుసుకట్టు చెరువులు ఆయా గ్రామాలు, రెవెన్యూ గ్రామాల పరిధిలోని వ్యవసాయభూములకు రెండుపంటలకు సాగునీటిని అందించేవిధంగా నిత్యం నీటితో కళకళలాడుతుండేవి. అయితే గడిచిన పదేళ్ళ క్రితం వరకు చెరువుల పరిరక్షణకు గాను ప్రత్యేక విభాగంగా ఉన్న ఇరిగేషన్ శాఖ యంత్రాంగం చర్యలు చేపట్టడం జరిగేది. ఆతరువాత క్రమంలో నీటిపారుదల విభాగాలను ఒకే గొడుగుకిందకు తీసుకువచ్చిన గత ప్రభుత్వం ఆదిశగా వనరుల పరిరక్షణకు చర్యలు చేపట్టకపోవడం, ఇందుకు సంబంధించి అవసరమైన నిధులను విడుదల చేయకపోవడం తో పాటు ఏకీకృత విభాగంగా మారిన క్రమంలో ఉన్నతఅధికారులు బాధ్యతలను చేపట్టినప్పటికీ క్షేత్రస్థాయిలో సిబ్బంది నియామకాలు లేకపోవడం, ఆయా ప్రాంతాలలో ఉన్న చెరువులు,కుంటలకు సంబంధించిన భూముల విషయంలో అవగాహన లేకపోవడంతో పాటు అధికారపార్టీ నాయకులుగా ఉన్న వారి సూచనలతో చెరువు శిఖం భూములు ఆక్రమణలకు గురవుతున్నా ఎక్కడా



అడ్డుకునేందుకుగాని, ఆయా చెరువుల కింద ఉన్న భూమి ఎంతమేరకు ఉన్నదన్న స్థితిని కూడా పట్టించుకునేందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు,యంత్రాంగం చర్యలు లేకపోవడం శోచనీయం. చింతకాని మండలంలో ఇటవలి తన భూమిని ఆక్రమించారని, తనకు న్యాయం చేయాలని ఆత్మహత్యకు పాల్పడిన రైతు సంఘటనలో కూడా ప్రొద్దుటూరు గ్రామంలోని చెరువు శిఖం భూమికి సంబంధించే చేపలసొసైటీ సభ్యుల ద్వారా రైతు కుటుంబానికి సంబంధించిన భూమి వివాదం చెరువన్నట్లు ప్రచారం,ఫిర్యాదులు నెలకొన్నసంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, శిఖం భూములుగా రైతుల ఆధీనంలో అక్రమంగా వందలాది ఎకరాలు ఉండగా, వందలాది మంది రైతులకు రెవెన్యూశాఖ యంత్రాంగం ద్వారా వీరికి పట్టాదారు పాస్‌పుస్తకాలు కూడా ఇవ్వడం తో ఆక్రమించుకున్నోళ్ళు ప్రభుత్వం నుండి రైతుబంధును పొందుతుండగా, మరికొందరు భూమిని సాగుచేసుకుంటూ అనుభవదారులుగా కొనసాగుతుండడం గమనార్హం. కాగా చెరువులు రైతుల భూములకు సాగునీటిని అందించడమే కాకుండా మత్స్యసొసైటీల ద్వారా చేపల పెంపకానికి ఉపయోగపడుతుండడం జరుగుతోంది. ప్రత్యక్షంగా రైతాంగానికి, పరోక్షంగా మత్స్యసొసైటీల సభ్యులకు జీవనభృతికి దోహదపడుతున్న నియోజకవర్గంలోని చెరువులను ఆక్రమణలనుండి పరిరక్షించాల్సిన అవసరం ఉందన్న డిమాండ్ రైతులు,సొసైటీల సభ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలనుండి వెలువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, ఇటీవలి చెరువుల నుండి మట్టితోలకాలకు నిబంధల మేరకు రైతుల పొలాలకు మట్టిని తరలించుకునేందుకు మాత్రమే అనుమతులు ఇవ్వాల్సిన అధికారులు నిబంధనలను అతిక్రమించి అక్రమార్కులకు తోలకాలకు అవకాశం కల్పించడం విమర్శలకు తావిచ్చేదిగా మారింది. అడపాదడపా గ్రామస్తుల ఫిర్యాదుతో పాటు పత్రికల్లో వచ్చే వార్తలతో మాత్రమే స్పందిస్తూ తాత్కాలికంగా కందకాలను తీసేందుకు చర్యలు చేపడుతున్న ఇరిగేషన్ అధికారులు, శాస్వతంగా చెరువుల ఉనికిని, వాస్తవ పరిధిని నిర్ధేశించే దిశగా హద్దులను ఏర్పాటుచేయకపోవడం పట్ల ఆక్రమణదారులకు అవకాశంగా మారడం, తద్వారా చెరువుల కింద సాగుబడిలో ఉన్న భూములకు సాగునీరందే పరిస్థితి లేకుండా పోవడం జరుగుతున్నదంటూ రైతుల ఆవేదనలు వ్యక్తం చేస్తుండడం గుర్తించాల్సిన అంశం. ఇప్పటికైనా నియోజకవర్గం పరిధిలో ఉన్న సాగునీటి వనరులను పరిరక్షించే దిశగా ఇరిగేషన్ యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టి గ్రామాలలో ఉన్న చెరువులకు రక్షణ కల్పించాలని, ఆక్రమణలకు గురైన శిఖం భూములను స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## విధులను బహిష్కరించి లాయర్ల నిరసన

మధిర,జూలై8(ప్రభాతవార్త)

కొత్తచట్టాల ప్రభావంతో భద్రాచలంలో న్యాయవాదిపై ఇటీవలి పోలీసులు దాడిచేసి కేసులు నమోదుచేసి చేతులకు బేడీలువేసి కోర్టుకు తీసుకురావడం సంఘటనను నిరసిస్తూ సోమవారం మధిర బార్‌అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించి నిరసనను వ్యక్తంచేసారు. ఈసందర్భంగా బార్ అధ్యక్షుడు బోడేడ్లపుల్లారావు,సీనియర్ న్యాయవాదులు వాసిరెడ్డివెంకటేశ్వరరావు,వాసంశెట్టికోటేశ్వరరావు, దిరిశాలజగన్మోహన్‌రావు తదితరులు మాట్లాడుతూ, కొత్తచట్టాల అమలు వలన ప్రజలపై పోలీసులకు పూర్తి నియంత్రాధికారం వస్తుందని, ప్రజలకు నిరసన వ్యక్తంచేసే హక్కు కూడా హరించుకుపోయే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. రాజద్రోహాన్ని దేశద్రోహంగా మార్చడం జరిగిందని, ప్రజలహక్కులకు భంగం కలిగినప్పుడు చేసే నిరసనలు,ప్రజాపోరాటాలపై ఉక్కుపాదం మోపేలా దేశద్రోహం కేసులను నమోదుచేసే అవకాశం ఉన్నదన్నారు. కోర్టులు బెయిల్ మంజూరుచేసినా పోలీసులు విచారణపేరుతో




ఎవరినైనా అదుపులోకి తీసుకునే వీలుందని, నేరారోపణతో ఎవరైనా వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారికి బేడీలు వేసి కోర్టుకు తీసుకువెళ్ళడానికి కొత్తచట్టం అనుమతించడం జరిగిందన్నారు.

## కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన సత్యనారాయణకు అభినందనలు

చింతకాని ప్రభాతవార్త :

తెలంగాణ నియమించిన కార్పొరేషన్ ఛైర్మన్‌లలో హస్తకళా ఛైర్మన్‌గా నియమితులైన నాయుడు సత్యనారాయణకు నేరడ గ్రామ మాజీ ఉపసర్పంచ్ దూసరిగోపాల్‌రావు అభినందనలు తెలియజేశారు. కష్టపడే నైజం, పేదలకు అండగా నిలబడాలనే తపన ఉన్న వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ గుర్తించి పదవి ఇవ్వడం హర్షనీయమని తెలిపారు. సత్యనారాయణ భవిష్యత్తు లో మరిన్ని పదవులు అలంకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఎమ్మార్వోకు కిసాన్ మోర్చా విజ్ఞప్తి

ఎర్రుపాలెం జూలై 8, ప్రభాతవార్త :

ఎమ్మార్వోకు బీజేపీ కిషన్ మోర్చా రైతు పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి సోమవారం విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్ సీజన్ మొదలై నెల రోజులు పైబడిన రైతు భరోసా ఇవ్వకుండా కాలయాపన చేస్తుంది. రైతులు పక్షాన బీజేపీ కిసాన్ మోర్చా రైతులను ఆదుకోవాలని రైతుల హత్యలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ రూ. 2లక్షలు వెంటనే అమలు చేయాలని, ఖరీఫ్ రబీ కలిపి రైతుకు రూ. 15వేలు సహాయం చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో కౌలు రైతుకు రూ. 15వేలు సాయం చేయాలని, వ్యవసాయ కూలీలకు రూ. 12వేలు సహాయం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ భీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వంలో చేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నూతక్కి నర్సింహారావు,, బీజేపీ దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి దేవరకొండ కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వరరావు, రావిరాల అబ్బారావు, కన్నా రామకృష్ణ, కత్తి రవి, కృష్ణారెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి



మధిర,జూలై8(ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించడంతో పాటు కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణను చేపట్టాలని డిమాండ్‌చేస్తూ పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందచేసారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు తిప్పారపులక్ష్మణ్,పివైఎల్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌వి.రాకేష్ మాట్లాడుతూ మండలంలో ఉన్నప్రభుత్వ పాఠశాలల్లో అనేక సమస్యలు ఉన్నాయని, మౌళికవసతుల కల్పనతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయపోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్‌చేసారు. కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, నిబంధనలకు విరుద్ధంగా సదరు విద్యాసంస్థల్లో కొనసాగుతున్న పుస్తకాలు,యూనిఫాంల విక్రయాలపై చర్యలు చేపట్టాలని వారు డిమాండ్‌చేసారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు రాకేష్,ప్రవీఈణ్,అన్వేష్,రోహిత్‌శర్మ,అఖిలాష్,సాయినాగచరణ్,నోబుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



మధిర,జూలై8(ప్రభాతవార్త)

మాజీ సిఎం దివంగత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం కేశవభవన్‌లో, వైఎస్సార్‌జంక్షన్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడిరాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఆయన ప్రవేశపెట్టి అమలుచేసిన సంక్షేమపథకాలు ప్రజల్లో ఆయనకు సుస్థిరస్థానాన్ని కల్పించాయన్నారు. నిరుపేదలకు ఆరోగ్యశ్రీతో పాటు ప్రతిఇంటికి కూడు,గూడును అందించేందుకు, విద్యార్థులకు ఉన్నతవిద్యావకాశాలను అందించే లక్ష్యంతో అమలుచేసిన ఫీజ్‌రీయంబర్స్‌మెంట్ పథకం ఎన్నోకుటుంబాల్లో వెలుగులు నింపేందుకు దోహదపడ్డాయన్నారు. ఈకార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్‌అధ్యక్షుడు చావావేణు,నాయకులు దారాబాలరాజు,అద్దంకిరవి,కర్నాటిరామారావు,దేవిశెట్టిరంగ,మొండితోక సుధాకర్,బొమ్మకంటిహరిబాబు,నిడమానూరువంశి,తలుపులవెంకటేశ్వర్లు, రాజేంద్ర లతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెరుమళ్ళపల్లి కుటుంబ సభ్యులకు పరామర్శ

ఎర్రుపాలెం, జూలై 8, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు పెరుమళ్ళపల్లి శ్రీనివాసరావు గత కొంతకాలంగా అనారోగ్య కారణాల వల్ల సోమవారం ఖమ్మం హాస్పిటల్‌లో మరణించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చావా రామకృష్ణ, జడ్పీటీసీ శీలం కవిత, మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, కార్యదర్శి యన్నం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ తరుపున తీవ్ర ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు.

# పేటలో కూటమి

## ఆంధ్రా ఫలితాలతో ఊపందుకున్న సమీకరణలు

గ్రామ స్థాయి క్యాడర్ బలోపేతానికి టిడిపి కసరత్తు

పాత కాపులంతా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు

బిఆర్ఎస్ క్యాడర్‌పైనా కన్ను

పార్లమెంట్ ఎన్నికల్లో పెరిగిన బిజెపి బలం

చంద్రబాబు స్థాయిలో మంతనాలు




అశ్వారావుపేట-ప్రభాతవార్త

కూటమి ప్రయోగం ఆంధ్రాలో అద్భుత విజయం సాధించిన క్రమంలో అదే ఊపుతో తెలంగాణాలోనూ దూసుకుపోయేందుకు పెద్ద స్థాయిలోనే వ్యూహాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. అందుకు అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గంతోనే ముహూర్తపు షాట్ తీయాలనుకుంటున్నారట. పెద్దపెద్ద తలకాయలు ఇప్పటికే ఇలాటి సరికొత్త రాజకీయ సమీకరణలో తలమునకలై ఉన్నట్లు సమాచారం. 1983 నుంచీ తెలుగుదేశంలో క్రియాశీలంగా పనిచేసిన అనేకమంది సీనియర్లు అందించిన సమాచారమే ఇది. టిడిపి-బిజెపి-జనసేనలతో సంయుక్తంగా ప్రతీ గ్రామంలో ఇప్పటినుంచే బలమైన పునాదులు వేయబోతున్నారట. ఈ సందర్భంగా విజయవాడలో హైలెవెల్ మీటింగ్ నిర్వహించి అనేక మార్గదర్శకాలు ప్రథమ ద్వితీయ శ్రేణి క్యాడర్‌కు అందించినట్లు తెలిసింది. ఇందులో ప్రధానంగా వారు తీసుకున్న అంశాలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి. అవేమంటే., తెలంగాణాలో ప్రస్తుతమున్న కాంగ్రెస్ మీద వచ్చే ఎన్నికల నాటికి ఎలాగూ సహజమైన వ్యతిరేకత ఉంటుందని, ఆ పరిస్థితుల్లో ప్రజలకు చక్కని రాజకీయ ప్రత్యామ్నాయాన్ని తయారుచేసి పెట్టాలని మూడు పార్టీల పెద్దలూ నిర్ణయించారంటున్నారు. బిఆర్ఎస్ ఎలాగూ నీరసపడుతున్నందున, ఈ విషయంలో ఆ పార్టీ శ్రేణులంతా నిర్వేదంలో ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో వాళ్ళందరినీ తమలో మిళితం చేసుకుని తిరుగులేని శక్తిగా అధికార కాంగ్రెస్‌ని ఢీ కొట్టాలనేది వారి ఆకాంక్షగా చెబుతున్నారు.

**ఆ పెద్ద తలకాయలెవరు ?**

తొలినుంచీ తెలుగుదేశంలో ఉండి ఓ స్థాయికి చేరిన కొందరు పెద్దలు తమ హస్తాలను వారున్న ఇంట్లోంచి పక్కింటి కిటికీలోకి "బారుగా చాపుతున్నట్లు" ప్రచారం జరుగుతున్నది. ఇందులో రహస్యమేమీ కనిపించడంలేదు కూడా. ఎందుకంటే రాజకీయాల్లో గుట్టుమట్లు, నైతికతలు ఒకప్పుడు. ఇప్పుడవేమీ అక్కర్లేదు. పొరుగింటి పుల్లకూరకోసం బహిరంగంగానే పాకులాడుతున్నట్లు ఫొటోలు వేయించేసుకుంటున్నారు. "అవును తమ రాజకీయ భవిష్యత్తుని చాలా ముందుగానే సర్దిపెట్టుకుంటున్నాం" అనే ధోరణిలో సాగుతున్న తంతు., అశ్వారావుపేట నియోజకవర్గంలో కూటమి కి బాటలు వేసేస్తున్నట్లే. ఓటర్ల భావాలు కూడా ఇందుకు భిన్నంగా ఉండటం లేదు. పార్టీలు మారిస్తేనో, అవినీతి మరకలు అంటుకుంటేనో ఒకప్పుడు మహాపాపం. ఇప్పుడదేం లేదనేది ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దీంతో అగ్రజులు నిర్మొహమాటంగానే తమ ప్రవర్తనల ద్వారా సంకేతాలు పంపుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. వీటిని ఆకళింపు చేసుకోలేని అర్థం చేసుకోలేని నేతలెవరైనా ఉంటే దానికి ఎవరేం చేయలేరు. భవిష్యత్తులో కాంగ్రెస్‌కు గట్టి ప్రత్యామ్నాయం ఖాయంగా కనిపిస్తున్నది.

**50వేల ఓటు ఎటూపోదు**

అశ్వారావుపేట నియోజకవర్గం తెలుగుదేశానికి మంచి ఓటుబ్యాంకున్న ప్రాంతమే. నియోజకవర్గాల పునర్విభజన తరువాత 2009 లో అశ్వారావుపేట హెడ్‌క్వార్టర్ ఏర్పడినప్పుడు జరిగిన తొలి ఎన్నికలో తెలుగుదేశం సొంతంగా పోటీచేయలేదు. ఎలయెన్స్‌లో సిపిఎం కి ఇవ్వడం మూలంగా ఈ సిగ్మెంట్‌లో ఆ పార్టీ బలమెంతో స్పష్టం కాలేదు. ఆ తరువాత రాష్ట్రం విడిపోయి తెలంగాణా లో జరిగిన 2014 నాటి సాధారణ ఎన్నికలో తెలుగుదేశం నుంచి పోటీచేసిన మెచ్చా.నాగేశ్వరరావుకి 48వేల616 (34.1శాతం) ఓట్లు వచ్చాయి. ఆనాటి పరిస్థితుల్లో వైఎస్ఆర్ పార్టీ అబ్యర్థి తాటి.వెంకటేశ్వర్లు 930 ఓట్ల అత్యల్ప మెజారిటీతో మాత్రమే టిడిపిని ఓడించడం గమనార్హం. ఇక ఆ తరువాత 2018 లో మళ్ళీ ఎన్నికలు జరిగితే., తెలుగుదేశం అబ్యర్థి అదే మెచ్చా.నాగేశ్వరరావు 61124 ఓట్లతో ఎంఎల్ఏ అయ్యారు. ఇక్కడ కాంగ్రెస్ కూడా టిడిపితో జత కట్టినప్పటికీ 2014లో ఒంటరిగా బరిలో ఉన్న తెలుగుదేశానికి వచ్చిన ఓట్లకు., ఎలయెన్స్‌తో పోటీచేసిన 2018 నాటి పోలింగ్‌కు మధ్య కేవలం 12వేల508 ఓట్లు మాత్రమే మెచ్చాకు అదనంగా వచ్చిచేరాయి. దీన్ని బట్టి చూస్తే 2018లో కాంగ్రెస్ క్యాడర్ నుంచి టిడిపికి ఆశించిన స్థాయిలో సహకారం అందలేదు. హస్త గుర్తు సైకిల్‌కి బదిలీ అనేది ఎక్కువగా కాలేదు. యాతావాతా ఇదంతా ఎందుకు చెబుతున్నామంటే ఈ సిగ్మెంట్‌లో టిడిపికి 48నుంచి50 వేల ఓటు ఖచ్చితంగా నిక్షిప్తమై ఉన్నట్లే. దీనికితోడు భారతీయ జనతాపార్టీ మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో 9000 ఓట్లు దక్కించుకున్నది. అంతకుముందు ప్రతీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ 2000 ల కంటే మించి రాని ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగిందని చెప్పకతప్పదు. జనసేన విషయానికి వస్తే మొన్న 2018 ఎన్నికల్లో ఈ పార్టీనుంచి పోటీచేసిన ముయ్యబోయిన ఉమాదేవికి కేవలం 2023 ఓట్లు మాత్రమే వచ్చినప్పటికీ., ప్రతీసారి ఇలాంటి పరిస్థితే ఉండదని మొన్నటి ఆంధ్రా ఎన్నికలు తేల్చిచెప్పాయి. 2019లో అక్కడ జనసేనకు డిపాజిట్లు దక్కని అనేక స్థానాల్లో ఈరోజున విజయదుందుభి మోగించడాన్ని మనం ప్రత్యక్షంగా చూశాం కదా. అందుకని ఎప్పుడూ ఒకే ఈక్వేషన్ ఉంటుందని అనుకోవడం పొరబాటు. ఏదైనా రాబోయే రోజుల్లో మన తెలంగాణా భూభాగంలో కూడా రాజకీయం రసకందాయంలో పడబోతున్నది.

---

# వీరన్న విధేయతకే పట్టం ...!

**-ఫారెస్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పొదెం**

**-ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల**

**-జిల్లా కాంగ్రెస్‌లో వెల్లువిరిస్తున్న హర్షాతిరేకాలు**



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

విధేయతకే కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టింది. విలువలు ఉన్న వీరన్నను కాంగ్రెస్ గుర్తించింది. ఫారెస్టు డెవలప్‌మెంట్ చైర్మన్‌గా వీరన్నను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు విడుదల చేసింది. దీంతో భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్‌లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. అసలుసిసలైన కాంగ్రెస్ కార్యకర్తగా, కష్టకాలంలో కాంగ్రెస్ అండగా ఉండటమే కాక, కోట్లాది రూపాయల ఆఫర్లను తృణపాయంగా విడిచి ఆదర్శ రాజకీయ నేతగా ఉన్న వీరన్నకు మంచి గుర్తింపు లభించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం ఎమ్మెల్యేగా పోటీ చేసిన వీరయ్య స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైనప్పటికి వీరయ్య సేవలను కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తించడం గమనార్హం.

**-మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ...**

పొదెం వీరయ్య మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో కాంగ్రెస్ పార్టీ తరుపున ములుగు ఎమ్మెల్యేగా పోటీ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అజ్మీర చందూలాల్‌పై 1455 ఓట్ల మెజార్టీతో గెలుపొంది 11వ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో వీరయ్య తొలిసారిగా అడుగు పెట్టారు. 2004లో ములుగు అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి సీతక్కపై 14,595 ఓట్ల మెజార్టీతో వీరయ్య గెలుపొందారు. 2018 భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో దిగి టీఆర్ఎస్ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావుపై 11,785 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. 2023 భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో వీరయ్య ఓటమి చెందారు.

**-కాంగ్రెస్ పార్టీలో పలు పదవులు**

ఆది నుంచి వీరయ్య కాంగ్రెస్ వీర విధేయుడుగా ఉంటూ వచ్చారు. కాంగ్రెస్ అధిష్ఠానం వీరయ్యపై నమ్మకంతో పలు పదవులను అప్పజెప్పింది. ఏఐసీసీ మెంబర్, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులుగా, భద్రాద్రికొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుఉలుగా వీరయ్య బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ సారి భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో వీరయ్య ఓటమి పాలైనప్పటికి పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటూ అనంతరం జరిగిన ఎంపీ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థులకు భారీ మెజార్టీ రావడంలో వీరయ్య క్రియాశీలక పాత్ర పోషించారు. తరుచూ వివాదరహితుడుగా, కాంగ్రెస్‌కు వీర విధేయుడుగా ఉన్న పొదెం నాయకత్వంపై కార్యకర్తల్లో వీరయ్య చక్కని స్థానాన్ని పొందారు.

**-విలువలు ఉన్న వీరన్నగా కీర్తి**

పొదెం వీరయ్యకు విలువల వీరన్నగా మంచి పేరు ఉంది. భద్రాచలం ఎమ్మెల్యేగా వీరయ్య పనిచేస్తున్న సందర్భంలో రాష్ట్రంలో దాదాపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు టీఆర్ఎస్ వల వేసి తమ పార్టీలోకి లాక్కోవడం జరిగింది. ఆనాడు కాంగ్రెస్‌లో కేవలం నలుగురు ఎమ్మెల్యేలు మాత్రమే మిగలగా, అందులో వీరయ్య ఒకరు కావడం గమనార్హం. టీఆర్ఎస్‌లోకి వీరయ్య వస్తే కోట్లాది రూపాయలు, మంత్రి పదవి సైతం ఇస్తానని టీఆర్ఎస్ ఆఫర్లపై ఆఫర్లు ఇచ్చినప్పటికి .. మూడు రంగుల కాంగ్రెస్ జెండాను విడవక కాంగ్రెస్ వీర విధేయుడుగా నిలిచారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో వీరయ్య గెలవాల్సి ఉన్నప్పటికి ఆఖరి క్షణంలో తనతో ఉంటున్న వారి కుట్రలు, కుతంత్రాలతో వీరయ్య ఓటమి పాలు కాక తప్పలేదు. అయినప్పటికి వీరయ్యపై ఏజెన్సీ ప్రజల్లో ఉన్న అభిమానం చెక్కు చెదరలేదు.

---

## దళిత ఎస్ఐ ఆత్మహత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

**పోలీస్ శాఖలో కుల వివక్షపై సీఎం స్పందించాలి**

**ఎస్.ఐ. కుటుంబానికి న్యాయం చేయాలి.**

**కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్**

ఖమ్మం కార్పొరేషన్, జులై 8 ప్రభాతవార్త :



చట్టాలు అమలు చేసే స్థానాల్లో ఉన్న పోలీసు శాఖలో కుల వివక్ష వేధింపులు ఉండటం వల్లే దళిత ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకుని మరణించాడని ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించాలని, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట దళిత ఎస్సై శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్యపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఎన్నెస్పీ క్యాంప్ రోడ్డుపైన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ 25రోజుల కిందటనే తను ఎదుర్కొన్న వివక్ష వేధింపులపై జిల్లా ఎస్పీకి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన ఫలితం కుల వివక్ష వేధింపులను వివరించాడని పోలీసు ఉన్నతాధికారులు సరైన సమయంలో స్పందించకపోవడం వల్లే దళి ఎస్సై ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. సిఐ జితేందర్ రెడ్డి, కానిస్టేబుళ్ళ కొందరు వేధించిన తీరు వల్లే మనస్తాపానికి లోనయ్యి ఆత్మ హత్య చేసుకున్నాడని చెప్పారు. ఈఘటనపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచరణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, పొన్నెకంటి సంగయ్య మాచర్ల గోపాల్, నందిగామ కృష్ణ, పి.కృష్ణ, ఎనవ పుల్లారావు పాల్గొన్నారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

## గురు పౌర్ణమికి ఆరాధ్యుడు శ్రీకృష్ణ భగవానుడే

కార్పొరేషన్, జులై 8, ప్రభాతవార్త: ఈనెల 21వ తేదిన ఆషాడ మాసంలో వచ్చే గురుపౌర్ణమిని పురస్కరించుకొని ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర విడివోస్ కాలనీలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటి సభ్యులు ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. గురువు గుణాతీతుడు అలాగే రూపవర్ణితుడు, గుణముల మలినం లేదు అలాగే రూపం లేదు కాబట్టి గురు అన్నారు. ఇంకా గుంధ్రము అను పదము నుడి పుట్టిన పదమే గురువు అని చెప్పవచ్చు. అది మద్యాంత రహితుడైన పరమాత్మ భూమిపై భగవంతుడు(శ్రీకృష్ణుడు)గా జన్మిస్తే అయనను గురువు అని



అంటాము. పూర్వము గురువు గుండ్రాయి లాంటి వాడు సామెతగా అనేడి వారు అది అంతము లేని గుండ్రాయి కూడా మొదలు చివర అనేవి ఉండవు కాబట్టి అలా పోల్చారు. దేవుడే మనిషి జన్మిస్తే ఆయనను మాత్రమే గురువు అని అనాలి. ఆషాడ మాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుట వలన గురు పౌర్ణమి నిర్ణయించి సాక్షాత్తు శ్రీకృష్ణుడుని మాత్రమే జగద్గురువుగా భావించి గురుపూజ చేయ్యాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటి అధ్యక్షుడు సభ్యులు నాగరాజు, సత్యం, లక్ష్మణ్, నరేష్, నాను, మల్హార్, ఉమేష్, శ్రీనివాసరావు, దుర్గా ప్రసాద్, లోకేష్, సంజయ్, ప్రకాష్, నగేష్, కాశిం, సంజయ్, విజయమ్మ, అశ్విని, సుజాత, మమత, ఐశ్వర్య, జయ, కవిత, పార్వతి, షేక్ సైదాబి తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### కమిషనర్ అభిషేక్ అగస్త్య

కార్పొరేషన్, జులై 8, ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య అధికారులను ఆదేశించారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో కమీషనర్ ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించారు. రెవిన్యూ సెక్షన్‌కు సంబందించిన సీనియర్ సిటిజన్ ఒకరు వాకర్‌పై అతి కష్టం మీద కమీషనర్ దగ్గరకు వస్తున్నది గమనించి కమీషనర్ ఆ పిటీషనర్ దగ్గరకి వెళ్లి ఆ పిటీషనర్ నీ వారి సమస్య ఏంటో కనుక్కొని ఆ సమస్యను త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇక నుండి ఒకసారి వచ్చిన దరఖాస్తు ప్రజావాణిలో రాకుండా చర్యలు చేపట్టాలని టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, ఇంజనీరింగ్, ఇతర అన్ని విభాగాల వాళ్లు అందరూ ఈ రోజు వచ్చినటువంటి దరఖాస్తుని ఈ వారంలోగా పరిష్కార అయ్యేలా చర్యలు చేపట్టాలని మళ్లీ అదే సమస్యతో ఎవరు మరొక ప్రజావాణి కార్యక్రమానికి రాకుండా ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

## బ్యాడ్మింటన్‌లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన రెజొనెన్స్ విద్యార్థి

ఖమ్మం విద్యావిభాగం, జులై 8, ప్రభాతవార్త: ఖమ్మంజిల్లా బ్యాడ్మెంటన్ ఆసోసియేషన్ వారు జిల్లా స్థాయిలో నిర్వహించిన బ్యాడ్మెంటన్‌లో రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థిని జె.అవంతిక సింగిల్ డబుల్స్‌లో అండర్-15 విభాగంలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి పొంది రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినది. సర్దార్ పటేల్ స్టేడియంలో వారు నిర్వహించిన బహుమతి ప్రధానోత్సవంలో అతిథులచే మెమోటో జిల్లా టాపర్ సర్టిఫికేట్‌లను అందుకోవడ జరిగింది. ఈ సందర్భగా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో అభినందన సభ ఏర్పాటు చేసి, స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ బ్యాడ్మెంటన్‌లో అండర్-15 విభాగంలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి పొంది ఈనెల 15న మెదక్‌లో జరగబోవు రాష్ట్ర స్థాయి బ్యాడ్మెంటన్‌కు ఎంపికైన జె.అవంతికను అభినందించి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు అన్ని రంగాల్లో తమ ప్రతిభ కనపరుస్తున్నారంటూ విద్యార్థి దశ నుంచే మంచి క్రమశిక్షణ అలవాట్లు, కష్టపడే తత్వం, ఆచరణ వంటి విత్తనాలు నాటితే గెలుపు అనే పంట వస్తుందని అప్పుడే మన అనుకున్న లక్ష్యాలను చేరుకుంటామని, పుస్తకాలలో ఉన్న జ్ఞానాన్ని పొందుతూనే సామాజిక స్పృహతో మేధావులుగా తీర్చిదిద్దబడాలని, ప్రతి విద్యార్థి న్యాయంగా నీతిగా, నిజాయితిగా జీవించాలని తెలియజేస్తూ విద్యార్థులలో అమోఘమైన స్ఫూర్తిని నింపి వారిని ప్రేరేపిస్తూ వారి భవిష్యత్తుకు ఉన్నత ప్రణాళికలను రూపొందిస్తూ అన్ని రంగాల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నామని తెలియజేస్తూ, అవంతికను రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించండి

### కమిషనర్‌కు దివ్యాంగుల వినతి

కార్పొరేషన్, జులై 8, ప్రభాతవార్త: దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తూ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్యకు జిల్లా కాంగ్రెస్ పార్టీ దివ్యాంగుల అధ్యక్షుడు కుంచం ఉప్పలయ్య ఆధ్వర్యంలో దివ్యాంగులు సోమవారం వినతిపత్రం అందజేశారు. గత మూడు సంవత్సరాల నుండి ఎటువంటి దివ్యాంగులకు లోన్‌లు అమలు చేయట్లేదని, ఇప్పటికే డిఎంఒ ఆఫీస్ నుండి పంపిన ఆన్‌లైన్ లిస్ట్ మున్సిపల్‌కు



పంపారని, ఆ జాబితా త్వరగా సెలక్షన్ చేయాలని కోరారు. ఔట్‌సోర్సిగ్ ఉద్యోగాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని గత పది సంవత్సరాల నుండి ఈ జిల్లాలో బ్యాక్‌లాగ్ నోటిఫికేషన్స్ ఇవ్వట్లేదని, వెంటనే బ్యాక్‌లాగ్ నోటిఫికేషన్ ఇవ్వాలని వినతిపత్రంలో కోరారు. దీనికి ఆయన వెంటనే స్పందిస్తూ క్రింది అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు మద్రికంటి నాగేశ్వరరావు, ముదిగొండ మండలం అధ్యక్షులు నూకపోగు కోటి, నగర మహిళా అధ్యక్షురాలు సుకన్య, జిల్లా ఉద్యోగుల అధ్యక్షులు జంగిపల్లి శ్రీను, సుమన్, జానీ పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్

## 6వ రోజుకు చేరిన న్యాయవాదుల దీక్షలు

ఖమ్మం లీగల్, జులై 8, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు నల్ల చట్టాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయి. అని న్యాయవాదులు రిలే నిరహార దీక్షలు చేస్తున్నారు. ఈ దీక్షలు 6వ రోజుకు చేరుకున్నాయి. సోమవారం మూడు చట్టాలను వెంటనే రద్దు చేయాలని న్యాయవాదులు దీక్షలో కూర్చున్నారు. వీరిలో మార గాని శ్రీనివాసరావు, పఠాన్ అమీర్ ఖాన్, మీసాల వెంకటేశ్వర్లు, ముమ్మడి సతీష్, ఉబ్బలపల్లి నిరోషా దీక్షలో కూర్చున్నారు. వీరికి వివిధ న్యాయవాదుల సంఘాల నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఎం.నిరంజన్‌రెడ్డి, వడ్డెల కృష్ణ మూర్తి, ఒరుగంటి శేషగిరి రావు, వి.లక్ష్మీనారాయణ, బిచ్చాల తిరుమలరావు, విప్లవ కుమార్, కె. రాజశేఖర్ రెడ్డి, ఏడునూతల శ్రీనివాసరావు, శ్రీనివాసరావు, బెంకటి వెంకటేశ్వర్లు, జక్కంపూడి నాగేశ్వరరావు, మేకల సుగుణరావు, సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ఎల్లో కలర్ డే సెలబ్రేషన్స్

ఖమ్మం, విద్యావిభాగం, జులై 8, ప్రభాతవార్త:



ఖమ్మనగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రీప్రైమరీ సెక్షన్ ఎల్లో కలర్స్‌డే సెలబ్రేషన్స్ జరిగాయి. ఈ సెలబ్రేషన్స్‌లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు అందరూ పసుపు రంగు దుస్తులు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. అంతేకాకుండా ఈ రోజు వారు పసుపు రంగులో ఉండే ఆహార పదార్థాలతో ఫుడ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ఎల్లో కలర్‌డేలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు పసుపు రంగును గుర్తించడం అలాగే పసుపు రంగులో ఉన్న ఆహార పదార్థాలను స్వీకరించడం ద్వారా ఏ విధమైన ప్రయోజనాలు శరీరానికి చేకూరుతాయో తెలుసుకుంటారు. అంతే కాకుండా పసుపు రంగు యొక్క ప్రాధాన్యతను వారు ప్రకృతిలో గుర్తించగలుగుతారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు విద్యార్థులతో పసుపు రంగు థీం ఆధారంగా వివిధ రకాల ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు రంగులకు సంబంధించిన జ్ఞానము చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా శ్రీదేవి, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బావి జీవితం సుఖ సంతోషాలతో గడపాలి

### పోలీస్ కమీషనర్ సునీల్ దత్

క్రైం ఖమ్మం, జులై 8, ప్రభాతవార్త: పదవి విరమణ మంత్రం భావి జీవిత సుఖ సంతోషాలతో గడపాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. సోమవారం ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డులు షేక్ మస్తాన్‌ను సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘకాలం వివిధ విభాగాల్లో బాధ్యతలు నిర్వహించి పోలీస్ శాఖకు ఎనలేని సేవలందించారని కొనియాడారు. పదవి విరమణ తన వృత్తికే కానీ వ్యక్తి తన కాదని తోడ్పాడు అందించిన కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఏసిపి సుశీల్‌సింగ్, హోంగార్డ్ ఆర్ఐ సురేష్, హోంగార్డు ఆఫీసర్స్ సంఘ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదల అభ్యున్నతి కోసం వైఎస్సార్ ఎన్నో పథకాలు

## -మణుగూరులో ఘనంగా

## వైఎస్సార్ జయంతి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 8 :*

మణుగూరు మండల రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల రెడ్డి సమాఖ్య అధ్యక్షులు నాసిరెడ్డి విజయ్‌భాస్కర్‌రెడ్డి, గౌరవ సలహాదారులు సామ శ్రీనివాసరెడ్డిలు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సామ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం వైఎస్సార్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. నిరుపేదల కోసం వైద్య, విద్య వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు అయ్యేందుకు కృషి చేశారని అన్నారు. ప్రజలు ఎన్నటికీ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు మరిచిపోలేనివన్నారు. ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య సభ్యులు



సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, ఆలేటి అశోక్‌రెడ్డి, సామ శ్రీనివాసరెడ్డి, సరెడ్డి రాఘవరెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, శ్యామల అశోక్, శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణరెడ్డి, కొండారెడ్డి, వెంకట్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, శ్యామల రామిరెడ్డి, సారంపెల్లి రాంరెడ్డి, శంకర్‌రెడ్డి, నర్సి రెడ్డి, ఆదినారాయణరెడ్డి, ఆదిరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...**

మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్‌లు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల పేదలకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.కోటేశ్వరరావు, పి.రాజు, సౌజన్య, గాండ్ల సురేష్, బల్లెం సురేష్, కనకయ్య, మానస, ఆదిలక్ష్మీ, తిరుమలేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**ఎంపీ రేణుకాచౌదరి క్యాంపు ఆఫీసులో...**

మణుగూరు పట్టణంలోని ఎంపీ రేణుకాచౌదరి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ గురజాల గోపి ఆధ్వర్యంలో అక్షర మహిళ మండలి సభ్యులు సోమవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూరుద్దీన్, షబానా, బూర్గుల నర్సయ్య, శ్యామల, కిషన్, సరోజ, రేణుకాదేవి, సౌజన్య, రమణ, ప్రసన్న పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 8 :*



మండలంలోని సంతోష్‌నగర్‌లో గల శ్రీసత్యసాయి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల పాఠశాలలో సోమవారం మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డి ఆధ్వర్యంలో బీరువా, కూలర్, పుస్తకాలు, పెన్నులు, నిత్యవసర సరుకులు వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోల్ బ్లాక్‌ల వేలం వెంటనే నిలిపివేయాలి

### -మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ దీక్షలకు సీపీఐ మద్దతు

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 8 :*



సింగరేణి కోల్ బ్లాక్‌ల వేలం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు ఏరియాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ దీక్షలు సోమవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. మణుగూరు మండల సీపీఐ పార్టీ నాయకులు దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ మాట్లాడుతూ సింగరేణిలో కోల్ బ్లాక్‌ల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రైవేటీకరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కోల్ బ్లాక్‌ల వేలం జరిగితే సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని చూస్తుందన్నారు. ఏఐటీయూసీ ఆందోళనలకు సీపీఐ మద్దతు ఉంటుందని అవసరమైన ప్రత్యక్ష ఆందోళనలకు కూడా పూనుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సొంది కుటుంబరావు, తోట రమేష్, ఎస్‌కే సర్వర్, రాములు, ప్రసాద్, సీతారాములు, ఉమర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలి

### -యూటీఎఫ్ మణుగూరు మండల

### కార్యదర్శి షేక్ మీరా హుస్సేన్

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 8 :*

గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు,



బదిలీ షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని యూటీఎఫ్ మణుగూరు మండల కార్యదర్శి షేక్ మీరా హుస్సేన్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరులో యూటీఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం తక్షణమే గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయులు ప్రమోషన్లతో పాటు బదిలీల షెడ్యూల్‌ను తాత్సారం చేయకుండా సత్వరమే విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షులు కారం సీతారామయ్య, ఉపాధ్యక్షురాలు తోట విజయలక్ష్మీ, జిల్లా కార్యదర్శి స్వర్ణజ్యోతి, ఎం.కుమారస్వామి, వజ్జా కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 8 :*



మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూల్‌లో నిరుపేద విద్యార్థినీ చదువు కోసం భరోసా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సభ్యురాలు ఉప్పుతల నీల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండీ అమీనుద్దీన్, సభ్యులు వరుణ్, తిరుపతి, స్కూల్ హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు వేణు, కృష్ణబాబు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి

## గోపురం నిర్మాణం చేపట్టాలి

### -మణుగూరు ఏరియా ఎస్వోటూ

### జీఎంకు టీబీజీకేఎస్ నాయకుల వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 8 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ అంబేద్కర్ పార్కు ఎదురుగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి గోపురం ఏర్పాటు చేయాలని కోరుతూ ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఎస్వోటూ జీఎం శ్యాంసుందర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్‌కుమార్, నాగేశ్వరరావు, వినయ్‌కుమార్, ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే పొదెంకు

## కార్పొరేషన్ ఛైర్మన్ పట్ల హర్షం

### -మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 8 :*



జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యను తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ కార్పోరేషన్ ఛైర్మన్‌గా నియమించడం పట్ల మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిస్వార్థ సేవకు తగిన ఫలితం దక్కిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## చిర్రకుంటకు గండి

### వృధాగా పోతున్న నీరు

### ఆందోళనలో ఆయకట్టు రైతులు

*కరకగూడెం, ప్రభాతవార్త:*



గతరెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల రాయనపేట గ్రామ శివారులోని చిర్రకుంట చెరువుకు గండిపడింది. ఆయకట్టు రైతులు తెలిపిన వివరాల ప్రకారం చెరువు కట్ట బలహీనంగా ఉండటంతో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి గండి పడిందని తెలిపారు. చెరువు కిందఉన్న పొలాల్లో మట్టి నీటితో కొట్టుకు పోతుందని అధికారులు స్పందించి కట్టకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి : పివైఎల్

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*

వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయని గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని పివైఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, పివోడబ్లు జిల్లా అధ్యక్షురాలు వై సావిత్రిలు అన్నారు. పట్టణంలోని ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ఇప్పటికే గ్రామాల్లో పట్టణాల్లో ప్రబలుతున్నాయని జ్వరపీడితులు రోజురోజుకు పెరిగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. గ్రామాల్లో ఎన్నడూ లేని



విధంగా విసజ్వరాలబారినపడి కాళ్ళనొప్పులు, కీళ్ళనొప్పులతో రోగులు నడవలేస్థితిలో బాధపడుతున్నారని అన్నారు. ఏజెన్సీ పల్లెల్లో గిరిజనుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని నిరుపేద ప్రజలు ఇబ్బందులు పడకుండా గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి విషజ్వరాలను అరికట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని లేనియెడల ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యనగంటి గణేశ్, కోరం ముత్తక్క, జి కుమారి, ధరావాత్‌దేవా పాల్గొన్నారు.

# బహిర్గతమౌతున్న నిర్లక్ష్యం!!

## వర్షంతో కొట్టుకుపోతున్న నామమాత్రపు పనులు ఆందోళన చెందుతున్న స్థానికులు

*దమ్మపేట, జూలై 8 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేట గ్రామ శివారులో గల శివాలయం సమీపంలో కొట్టుకుపోయిన రహదారి విషయంలో అధికారులు చేపట్టిన నామ మాత్రపు మరమ్మత్తు పనులు ప్రమాదకరంగా మారాయి. వివరాలకు వెళితే. దమ్మపేటలోని శివాలయం సమీపంలో గల పేరంటాల చెరువుకు మీచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీగా వరద నీరు చేరుకుంది. ఈక్రమంలో వరద ఉధృతికి చెరువుకు గండి పడటం, శివాలయం సమీపంలో రోడ్డు భారీగా కోతకు గురి కావడంతో పంటలు దెబ్బతిన్నాయి. ఈ విషయంపై ప్రభాతవార్త రైతుల, ప్రజల ఇబ్బందులను గుర్తించి వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నెలరోజుల క్రితం అధికారులను అప్రమత్తం చేస్తూ వార్తలను ప్రచురించడం జరిగింది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు కొట్టుకు పోయిన రోడ్డుకు





నామ మాత్రంగా మట్టి పోసి వదిలేశారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న క్రమంలో కొట్టుకుపోయిన చోట వేసిన మట్టి కొద్ది కొద్దిగా కొట్టుకు పోతుంది. భారీ వర్షాలు పడితే పరిస్థితి ఏమిటని స్థానికులు, రైతులు తీవ్ర ఆవేదన చెందుతూ సంబంధిత అధికారుల పనితీరుపై నొసలు చిట్లించుకుంటున్నారు. ప్రమాదం తీవ్ర స్థాయికి చేరితే గాని పట్టించుకోరా అంటూ దమ్మపేట పట్టణ వాసులు అధికార యంత్రాంగం తీరుపై మండిపడుతున్నారు. చెరువుకు గండి పడి నెలలు గడుస్తున్నా ఎంతో పగడ్బంధీగా మరమ్మత్తులు చేయాల్సిన యంత్రాంగా తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపు కోవడంపై తీవ్ర విమర్శలు ఎదుర్కొంటుంది. ఒకపక్క చెదురు మదురు వర్షాలు పడుతుండటం, వానాకాలం సీజన్ ప్రారంభమై ఖరీఫ్ సాగుకు సన్నద్ధం అవుతున్న ఆయకట్టు రైతులు ఏ రోజుకు ఆ రోజు దేవుడిపై భారం వేస్తూ సాగుకు సన్నద్ధం అవుతున్నారు. పేరంటాల చెరువుకు పడిన గండిని పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పూడ్చాలని, రోడ్లకు సైడ్ బర్మ్‌లు పటిష్టంగా చేసి భారీ స్థాయిలో వర్షం వచ్చినా రోడ్డు కొట్టుకు పోకుండా పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. భారీ వర్షం పడి పొరపాటున చెరువు గండి తీవ్రత అధికంగా ఉంటే రైతులకు భారీ నష్టం జరుగుతుందని కావున అధికారులు ముందస్తుగా పగడ ్భంధీగా చర్యలు చేపట్టాలని, రైతులకు భరోసా కల్పించాలని కోరుతున్నారు.

# తల్లాడ లయన్స్ క్లబ్‌ను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలి

## - నూతన చైర్మన్ శాశ్వత పథకానికి రూపకల్పన చేయాలి- మాజీ గవర్నర్లు

*తల్లాడ, జులై 08, ప్రభాతవార్త*

జిల్లాలోనే తల్లాడ లయన్స్ క్లబ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంతో పాటు శాశ్వత పథకానికి నూతన లయన్స్ క్లబ్ చైర్మన్ బెల్లంకొండ ఆంజనేయులు శ్రీకారం చుట్టాలని డిస్ట్రిక్ట్ లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్‌లు అమృతవల్లి కోటేశ్వరరావు, పూరేటి గోపాల్‌రెడ్డిలు కోరారు. ఆదివారం రాత్రి స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో తల్లాడ మండలం 15వ లయన్స్‌క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం రీజనల్ చైర్మన్ దారా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పనిచేసిన చైర్మన్లు జిల్లా స్థాయిలో గుర్తింపు పొందారని, వారికి ధీటుగా నూతన క్లబ్





కార్యక్రమాలు చేస్తూ శాశ్వత పథకానికి రూపకల్పన చేస్తే తమవంతు సహకారం అందిస్తామని వారు హామి ఇచ్చారు. లయన్స్ క్లబ్ ద్వారా ఈ ఏడాది రూ. 9 లక్షలతో గత చైర్మన్ వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శిగా కటికి వెంకటేశ్వరరావు, కోశాధికారిగా శీలం వెంకటరెడ్డి కుటుంబ సభ్యులను క్లబ్ సభ్యులతో పాటు బంధుమిత్రులు, స్నేహితులు ఘనంగా సన్మానించారు. వివిధ గ్రామాల నుండి క్లబ్ బాధ్యులు పెద్ద సంఖ్యలో హాజరు కాగా ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాపా మురళీకృష్ణ, కర్నాటి లక్ష్మారెడ్డి, మిట్టపల్లి నరసింహారావు, పూలబాల వెంకటేశ్వర్లు, అనుమోలు సర్వేశ్వరరావు, ఎర్రి నరసింహారావు, దగ్గుల నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో ఘనంగా డాక్టర్ వైఎస్ఆర్ జయంతి

*కామేపల్లి, జూలై 8 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ 75వ,జయంతి వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళ్ళులర్పించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

అనంతరం జరిగిన సభలో డోర్నకల్ కాంగ్రెస్ నేతలు కాలా సుశీల్‌కుమార్ జైన్, కాలా మనోజ్ కుమార్ జైన్‌లు మాట్లాడుతూ.... ఉమ్మడి ఏపీ సీఎంగా వైఎస్ఆర్ వ్యవసాయ అభివృద్ధికి ఉచిత విద్యుత్ పథకం కల్పించారని చెప్పారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఎంతో మంది పేదలకు లబ్ది చేకూరిందని తెలిపారు. ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు దారావత్ రాంజీనాయక్, బానోత్ మంగమ్మ, యువజన కాంగ్రెస్ నేతలు బోడ రాజేష్ నాయక్, గోపి నాయక్, మత్రు నాయక్, బోడ రాంజీ నాయక్,



సీనియర్ నాయకులు బట్టు నానునాయక్, రమేష్ నాయక్, డోర్నకల్ ఎస్సీ సెల్ నేత చిలుముల సర్వయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# యస్ఐగా పదవీ బాధ్యతల స్వీకరణ

*గుండాల, జులై 8 ప్రభాతవార్త :*



నూతన యస్ఐగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో యం రాజమౌళి సోమవారం పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 5న జిల్లాలోని 8 మంది యస్ఐలను స్థానచలనం చేస్తూ యస్‌పి కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ అయిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో గండాల పోలీస్ స్టేషన్‌లో గతంలో విధులు నిర్వహించిన కిన్నెర రాజశేఖర్ ములకలపల్లి స్టేషన్‌కు బదిలీపై వెళ్ళగా ములకలపల్లి పియస్‌లో యస్ఐగా విధులు నిర్వహించిన యం రాజమౌళి బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా యస్ఐ రాజమౌళి మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను కాపాడటమే మా భాద్యతఅని ఎవరికి ఏ సమస్యవచ్చినా నేరుగా పోలీసులను సంప్రదించాలని ఎవరూ పోలీసులంటే భయపడాల్సిన పనిలేదన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదన్నారు.

# తమిళనాడు బియస్‌పి రాష్ట్ర అధ్యక్షుని హత్యను ఖండించండి

*గుండాల, జులై 8 ప్రభాతవార్త :*



బహుజన సమాజ్‌పార్టీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు హర్మ్‌స్ట్రాంగ్ హత్యను ప్రతీ ఒక్కరూ ఖండించాలని పినపాక అసెంబ్లీ ఇన్‌చార్జ్ బొమ్మెర రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. హత్య జరిగి 2 రోజులు కావస్తున్నా నేరస్తులను పట్టుకోవడంలో డియమ్‌కే ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఈ హత్యా ఘటనను తక్షణమే సిబిఐకి అప్పగించాలని నేరస్తులను ఖఠినంగా శిక్షించాలని తెలిపారు. అశ్వారావుపేట యస్ఐగా విధులు నిర్వహిస్తూ సిబ్బంది వేధింపులకు తాళలేక శ్రీనివాస్ ఆత్మహత్యకు కారకులైన వారిపై యస్‌సి, యస్‌టి అట్రాసిటీ కేసు నమోదుచేసి నిందితులను రాష్ట్రప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు.

# కోర్టు విధులు బహిష్కరించిన న్యాయవాదులు



*ఇల్లెందు టౌన్, జులై 8 ప్రభాతవార్త :*

ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భ్యూక్యరవికుమార్‌నాయక్ మాట్లాడుతూ భద్రాచలం పట్టణానికి చెందిన కృష్ణప్రసాద్ న్యాయవాదిపై కేసు నమోదుచేసి అతనిపై భౌతికంగా దాడిచేసి చేతికి సంకెళ్ళువేసి పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని దానికి నిరసనగా విధులు బహిష్కరించారు. ఈ సంఘటనను ప్రతీ ఒక్కరూ ఖండించాలని ఈ విషయంపై రాష్ట్ర బార్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేసి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపడతామన్నారు. భవిష్యత్‌లో జిల్లాలో, రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని లేనియెడల అందరం ఐక్యంతో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి ఉమేశ్వరావు, కార్తీక్, నవీన్‌కుమార్, చెన్నకేశవరావు, వెంకన్న, నాగేశ్వరావు, జయప్రకాశ్, ఐలయ్య, యాకయ్య, ఊర్మిల పాల్గొన్నారు.

# ఈతరం నేతలకు ఆదర్శం పానుగంటి జీవితం



దమ్మ పేట,ఏజెన్సీ,జులై.8,ప్రభాతవార్త ;
5 దశాబ్దాలుగా రాజకీయలలో ఉన్న రాజకీయ భీష్ముడు పానుగంటి సత్యం.మచ్చలేని రాజకీయనేతగా పేద ప్రజల హృదయలలో చెరగని ముద్ర వేశార.పేదల పక్షపాతిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే పానుగంటి సత్యం మృతిపై అన్ని రాజకీయ పక్షాలు తమ సంతాపాన్ని వెలిబుచ్చాయి.పానుగంటి అంతిమయాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.తోలుతా కాంగ్రెస్ పార్టీతో చిన్న వయస్సులోనే రాజకీయ అరంగేట్రం చేసినా పానుగంటి అనంతరం తెలంగాణ తోలితరం ఉద్యమాన్ని నడిపిన మర్రి చెన్నారెడ్డితో కలిసి తెలంగాణ ప్రజా సమితిలో చేరి తోలితరం తెలంగాణ ఉద్యమకారుడిగా గుర్తింపు పొందారు.అనంతరం తెలంగాణ ప్రజా సమితి నేత కాంగ్రెస్‌లో చేరటంతో ఆయనతో పాటు కాంగ్రెస్‌లో చేరి నిత్యం పేదల సమస్యల పరిష్కరానికై నిరంతరం కృషి చేశారు.నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు,మాజీ మంత్రి జలగం ప్రసాదరావు తో కలిసి రాజకీయలు చేశారు.తెలంగాణ ప్రజాసమితి పోరాట సమయంలో దమ్మపేటకు వచ్చిన మర్రి చెన్నారెడ్డికి బాసటగా నిలిచి ఆయనకు స్వయంగా తన ఇంట్లో అతిథ్యం ఇచ్చారు.అనంతరం చెన్నారెడ్డి ముఖ్యమంత్రి పదవి అధిష్టించినపుడు ఏం పదవి కావాలి సత్యం అని అడిగినప్పుడు తనకు పదవులతో పనిలేదని పేదల సమస్యల పరిష్కరానికి పని చేస్తానని ప్రకటించారు.అనంతరం జరిగిన రాజకీయ పరిణమాలలో అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీలో చేరి సర్పంచ్,ఎంపిపి పదవులతో పాటు సుధీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో కీలక పదవులు చేపట్టి ఆ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రం సిద్దించాక తమ్మలతో పాటు టిఆర్ఎస్ పార్టీలో చేరారు.తోలితరం ఉద్యమకారుడిగా గుర్తింపు ఉన్న పానుగంటికి సముచిత స్థానం దక్కకపోవటంతో అనంతరం తెలుగుదేశం పార్టీలోను,చివరకు మాతృ సంస్థ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బలహీన వర్గాల నేతగా గుర్తింపు పొందిన పానుగంటి అన్ని వర్గల ఆదరాభిమానాలు చురగొన్నారు.చిన్నపదవి వస్తేనే కోట్లు,కోట్లు గడించే నేటి తరం రాజకీయనేతలకు భిన్నంగా అవినీతి మరక లేకుండా ప్రజల హృదయలలో చెరగని ముద్ర వేశారు.

## ఘనంగా జారే జన్మదిన వేడుకలు




అన్నపురెడ్డిపల్లి, జులై 08, ప్రభాతవార్త
స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ 41 వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల అభినందల మద్య జారే ఆదినారాయణ కేక్‌కట్‌చేశారు. తనపై చూపే అభిమానానికి, నాయకునిగా ప్రజలు తనను ఆశీర్వదించినందుకు ప్రతి ఒక్కరికీ ఋుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులువనమా గాంధీ, నాయకులు పర్సా వెంకటేశ్వరరావు, వేములపల్లి రమణ, మాజీ సర్పంచ్ పద్మ, పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజల మదిలో వైఎస్ఆర్‌ది చెరగని ముద్ర



కామేపల్లి, జూలై 8 ప్రభాతవార్త:
జాస్తిపల్లి, ముచ్చర్ల గ్రామంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ,జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి మాట్లాడుతూ....ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘ పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి ఆదర్శ గ్రామాల ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, పించన్లు, రేషన్ కార్డులు,ఇంటింటికి సంక్షేమ పథకాలు అందే విధంగా రైతాంగానికి ఉచిత కరెంటు, ఏకకాలంలో రూ.లక్ష రుణమాఫీ, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఫీజు రీయంబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, అనేక సంక్షేమ పథకాలు పేదవారికి లబ్దిపొందేలా పరిపాలన చేశారని, అందుకే నేటి వరకు ప్రతి ఒక్కరి హృదయాల్లో స్దిరస్దాయిగా నిలిచారన్నారు. కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బానోత్ సుజాత మంగీలాల్, దమ్మాలపాటి సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మయ్య, గుగులోత్ గబ్రునాయక్, సునీత, లక్ష్మీనారాయణ, ఎస్‌కె ఫత్తే మహమ్మద్, ధనియాకు హన్మంతరావు, దేవుళ్ళ రామకృష్ణ, వరికొల్లు సైదులు, దరావత్ అనురాధ,నర్సింగ్ రాజేష్,కోలా వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, వైఎస్ఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముచ్చర్ల వైఎస్ఆర్ సెంటర్‌లో జయంతి వేడుకలను నిర్వహించారు గోపాల్‌రెడ్డి కి నర్సింగ్ రాజేష్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## వైఎస్ఆర్ విగ్రహానికి నివాళి





అశ్వారావుపేట రూరల్, జూలై 8 ప్రభాతవార్త:
స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పుట్టిన రోజు వేడుకలు సోమవారం మండల కేంద్రం అశ్వారావుపేటలో ఘనంగా జరిగాయి. స్థానిక క్యాంప్ కార్యాలయంతో పాటు అమ్మ సేవా సదనం వృద్ధాశ్రమంలో జారె కేక్ కట్ చేసి పలువురికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన సెంటర్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు జారె పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమ్మసేవా సదనంలోని వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారికి దుస్తులు పంపిణీచేశారు. ఆశ్రమ నిర్వాహకులతో మాట్లాడి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఉచితంగా ట్రీట్‌మెంట్ చేపిస్తానని అన్నారు. అనంతరం ఆశ్రమానికి కొంత ఆర్థిక సహాయం చేశారు. ఇదిలా ఉండగా మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జారెను కలుసుకొని పుష్పగుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా సోమవారం మద్యాహ్నం కూడా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జారె బర్తడే సందర్భంగా అమ్మసేవా సదనంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, సత్యనారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్వారిగూడెంలో వైఎస్ఆర్ జయంతి వేడుక



దమ్మపేట, జూలై 8 ప్రభాతవార్త:
మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల వైఎస్ఆర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిన వైఎస్ఆర్‌ను గుర్తు చేసుకున్నారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా దారా యుగంధర్



దమ్మ పేట,ఏజెన్సీ,జులై,8,ప్రభాతవార్త ;
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దమ్మపేట మండలనికి చెందిన దారా యుగంధర్‌ను ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు దారా రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ చేతుల మీదుగా అయన కార్యలయంలో నియామక పత్రాన్ని అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్,దమ్మపేట మండల అధ్యక్షుడు పసుమర్తి రాంభద్రం, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు దారా నగేష్,జిల్లా ఆర్యవైశ్య యూత్ నాయకులు కక్కిరాల శివకృష్ణ,పసుమర్తి వీరేశ్వరవు పాల్గోన్నారు.

## కరెంట్ కోతలు లేకుండా చూడాలి: బిజెపి



దమ్మపేట, జూలై 8 ప్రభాతవార్త:
దమ్మపేట మండలంలో కరెంట్ కోతలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సోమవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కరెంట్ కోతల వలన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు జూనియర్ లైన్‌మెన్ పోస్టుల భర్తీ అలాగే ప్రతీ 1000 మీటర్‌లకు ఒకలైన్‌మెన్ అందుబాటులో ఉండాలని కోరుతూ వినతి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు కొలికపోగు ముసలయ్య, అసెంబ్లీ కన్వీనర్ జి దుర్గప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మడివి రవి, మండల ఇంచార్జి లకావత్ ప్రశాంత్, రూప నాగరాజు, కోరిపల్లి వెంకట కృష్ణ, పండూరి సందీప్, దొడ్డ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట కోర్టుకు జడ్జిని నియమించాలని వినతి

దమ్మపేట, జూలై 8 ప్రభాతవార్త:



దమ్మపేట కోర్టుకి జ డ్జి ని నియ మించాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి చేసుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని హైకోర్టు పోర్టు పోలియో జడ్జి గారైన జస్టిస్ ఎన్ శ్రవణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న బార్ అసోసియేషన్ పుష్పగుచ్చం అందజేసి మాట్లాడారు. దమ్మపేట కోర్టుకు జడ్జిని కేటాయించాలని, బార్ సమస్యలపై మాట్లాడారు. అదే విధంగా బార్ కౌన్సిల్ సెక్రటరీ నాగమణిని కూడా కలిసి వివరించారు. పై విషయాలపై వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు మారం సతీష్ కుమార్, ఎం శ్యామ్ సుధాకర్, లక్కినేని నరేంద్రబాబు, బాలరాజు, తిర్నాటి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేయాలి....



కారేపల్లి, జూలై 08, (ప్రభాతవార్త) : రైతులకు ఏలాంటి ఆంక్షలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రూ. 2లక్షలు రుణమాఫీ చేయాలని బీజేపీ మండల కిసాన్ మోర్చా నేతలు డిమాండ్ చేశారు. ఎమ్మార్వో కార్యాలయం ముందు సోమవారం ప్రదర్శన బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించి మండల తహశీల్దార్ సంపత్‌కుమార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. తురక నారాయణ, గంగుల శ్రీకాంత్‌లు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ. 2లక్షలు వ్యవసాయ రుణాన్ని భేషరతుగా మాఫీ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోకి కట్టుబడి రైతు భరోసా పేరుతో సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు రైతు భరోసా క్రింద ఖరీఫన రబీ కలుపుకొని రూ. 15వేలు ఆర్థిక తోడుపాటును అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు సైతం ఎన్నికల సమయంలో ఈ ప్రభుత్వం చెప్పిన విధంగా సంవత్సరానికి రూ. 15వేలు ఆర్థిక సహకారం ఇవ్వాలన్నారు. వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని సంవత్సరానికి రూ. 12వేలు సంవత్సరానికి వెంటనే అమలు చేయడంతో పాటు తెలంగాణలో ప్రధానమంత్రి పంటల భీమా యోజనను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ధనసరి శ్రీను, భూక్యా సుజాత, కరణ్, మాన్సింగ్, సతీష్, రాజకుమార్, నరేష్, విగ్నేష్, నగేష్, అశోక్, పొదెం రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి లాప్టాప్ వితరణ

వైరా,జులై08,(ప్రభాతవార్త):



వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షుడు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో లయన్ వుండ్రు శ్యామ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా మధిరకి చెందిన బిటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న తోట కళ్యాణికు లాప్టాప్‌కు ఆర్థిక సహాయం అందించారు. వైరాకి చెందిన బోడా అరుంధతికి కుట్టుమిషన్ అందించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతోమంది పేద విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం లాప్టాప్‌లు గ్రేట్ విజన్ క్లబ్ ద్వారా అందించామని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డిజెఎస్ లగడపాటి ప్రభాకర్‌రావు, జెడిసి వుండ్రు వరలక్ష్మి, సెక్రటరీ జాలా పుల్లారావు, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, జాలా మహలక్ష్మి, వుండ్రు అజయ్‌బాబు, లయన్స్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు



వైరా,జులై08,(ప్రభాతవార్త): బడుగు బలహీన వర్గాలకు దిక్సూచిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అనేక కార్యక్రమాలకు అంకురార్పణ చేసిన మహానేత అలుపెరగని బాటసారి రాజశేఖర్‌రెడ్డి అని వక్తలుఅన్నారు. వైరా సబ్ డివిజన్ ఐఎన్‌టియుసి నాయకులు వైరా మున్సిపాలిటీ లిమిట్స్‌లో ఉన్న రింగు రోడ్డు సెంటర్‌లో ఉన్న దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైరా పురపాలక చైర్మన్ సూతకాని జైపాల్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



కారేపల్లి, జూలై 8, (ప్రభాతవార్త) : సింగరేణి మండల కేంద్రంలో వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కారేపల్లి టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల మాట్లాడుతూ.... పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మైనార్టీల సంక్షేమ జ్యోతి, 108 అంబులెన్స్‌ల రూపశిల్పి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల అభిమానాన్ని చూరగొన్న నేతగా ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయారని అన్నారు. వైఎస్ఆర్ వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి ప్రతాప్, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, సొసైటీ డైరెక్టర్‌లు అడ్డగోడ ఐలయ్య, హీరాలాల్, సింగరేణి టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీనివాస్‌గౌడ్, వాణిజ్య జిల్లా నాయకులు సురేందర్, మనియర్, సట్టు వీరభద్రం, జిల్లా నాయకులు గుగులోత్ భీముడు, కిసాన్ సెల్ కడియాల సుధాకర్, షేక్ యాకూబ్ అలీ, మాజీ సర్పంచ్ మంగ్య నాయక్, రంజిత్, మణిగొండ, మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, మెదరి రాజా, మంగిలాల్, వినోద్, అజ్మీరా ఈర్య, బావ్‌సింగ్, బోడ రవి, గుగులోత్ రమేష్, సురేష్, బాలు, బోడా సెత్రామ్, కళ్యాణ్, క్రైప్ తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని 50పడకల ఆస్పత్రిగా చేయాలి...

కారేపల్లి, జూలై 8, (ప్రభాతవార్త) : జనాభా, విస్తీర్ణం పరంగా పెద్దదైన సింగరేణి ఏజన్సీ మండలంలో వసతుల సౌలభ్యం లేని కారేపల్లిలో పీహెచ్‌సీతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని, కారేపల్లి పీహెచ్‌సీని అప్‌గ్రేడ్ చేస్తూ 50పడకల ఆస్పత్రి (సీహెచ్‌సీ)గా మార్చాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌కు వినతిపత్రం ఇచ్చారు. సోమవారం ఖమ్మంలో గ్రీవెన్స్‌డేలో గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ఆధ్వర్యంలో కారేపల్లి మండల గిరిజనులు కలెక్టర్‌కు వైద్య సమస్యలను వివరించారు. పీహెచ్‌సీకి 108 వాహన సదుపాయం లేక రోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. ఏజన్సీ గ్రామాలు మండల కేంద్రానికి 30కిలోమీటర్ల దూరంలో ఉన్నాయని వారు వైద్యం కోసం 60కిలోమీటర్ల దూరంలోని ఖమ్మం వెళ్ళాల్సి వస్తుందన్నారు. కారేపల్లి పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అప్‌గ్రేడ్ చేయటంతో పాటు పల్లె దవాఖానాలకు సరిపడే మందులు, సౌకర్యాలు కల్పించాలని వినతిలో కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్ పాల్గొన్నారు.

## ఆక్రమణకు గురైన సిసి రోడ్డును స్వాధీనం చేసుకోవాలి

వైరా,జులై08,(ప్రభాతవార్త): ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు డివైఎఫ్ఐ, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. గండగలపాడు గ్రామంలో గతంలో గ్రామపంచాయతీ నిధులతో గ్రామ పాఠశాలకు, దేవాలయానికి వెళ్లే రైతులు నడిచే ప్రభుత్వ స్థలం దారిలో సిసి రోడ్డును నిర్మించారని, ఆ రోడ్డుపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించి ఇళ్ళు కట్టారని, ఆ ఇంటికి గ్రామపంచాయతీ కార్యదర్శి అనుమతి కూడా ఇచ్చాడని వారు ఆరోపించారు. ఇదేంటని ప్రశ్నించిన వారిపై అధికార అండతో రైతులపై కేసులు పెట్టించాడని పాఠశాలకు, దేవాలయానికి వెళ్లే రైతులు విద్యార్థులు వేరే మార్గం ద్వారా చుట్టూ తిరిగి వెళుతున్నారని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. అలాగే గ్రామపంచాయతీ తీయించిన బావి ప్రక్కన ప్రభుత్వ 50 గజాలు స్థలాన్ని మరో వ్యకినత ఆక్రమించుకున్నాడని, ఫలితంగా బావి దగ్గర నీళ్ళకు ఇబ్బంది అవుతుందని వారుతెలిపారు. ఈ రెండు సమస్యలపై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోవడం లేదని, ఆక్రమణదారులతో కుమ్మక్కయ్యారనే అనుమానం కలుగుతుందని వారు అన్నారు. పైగా ప్రశ్నించిన రైతులపై ఆక్రమంగా కేసులు పెట్టిస్తున్నారని వెంటనే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ సిసి రోడ్డుపై అక్రమంగా నిర్మించిన ఇంటిని ధ్వంసం చేసి స్వాధీనం చేసుకోవాలని, స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని వారుడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ వైరా పట్టణ అధ్యక్షుడు మురళి, తెలంగాణ రైతు సంఘం సీనియర్ నాయకులు వాసిరెడ్డి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## మాట తప్పని... మడిమ తిప్పని యోదుడు వైఎస్ఆర్



కారేపల్లి, జూలై 8, (ప్రభాతవార్త) : ప్రజలు ఇచ్చిన హామీలు నెరవేర్చడంతో పాటు మాత తప్పని... మడిమ తిప్పని మోధుడు వైఎస్ఆర్ అని కాంగ్రెస్ నేతలు కొనియాడారు. దివంగత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని సోమవారం కారేపల్లి సినిమాలు సెంటర్‌లో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుజాతి గర్విస్తున్న ఓటమి ఎరుగని నాయకుడు మాట తప్పని... మడమ తిప్పని యోధుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర సమగ్రాభివృద్ధే ధ్యేయంగా అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేసి పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమ దిశగా దేశంలో ఏ ముఖ్యమంత్రి పాలన చేయని రీతిలో ఒక్క రూపాయి కొత్త పన్ను విధించకుండా, ఒక్క రూపాయి పన్ను పెంచకుండా పాలన గావించారు. అభివృద్ధితో ఏర్పాటు వాదాన్ని నిరోధించి రాష్ట్రంలో మారుమూల ప్రాంత అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, తాజుద్దీన్ అదెల రామారావు, ఆదర్ల ఉపేందర్, తేజావత్ బాబురావు, చాంద్‌పాషా, శంషుద్దీన్, ఆదర్ల రాములు, దేగల ఉపేందర్ యాదవ్, మధ్యపోయిన మల్లేష్, తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి...



కారేపల్లి, జూలై 8,, (ప్రభాతవార్త) : ఖమ్మం కలెక్టరేట్ నందు సోమవారం జిల్లా కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌ను బీఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గౌసుద్దీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు గౌసుద్దీన్ పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కారేపల్లి మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, డ్రైనేజీ నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, మండల ఇతరత్ర సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి...

కారేపల్లి, జూలై 08, (ప్రభాతవార్త) : ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ మహమ్మద్ అక్తర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కారేపల్లి ఆదర్శ పాఠశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వన మహోత్సవం (వనాలు పెంచే ఉద్దేశ్యంతో సమూహంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటడం)లో భాగంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అక్తర్ మాట్లాడుతూ.... మొక్కలను వృధా చేయకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, జీవరాసుల మనుగడ, వాతావరణ సమతుల్యం మొక్కల మనుగడపై ఆధారపడి ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ నాగలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ రాంప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నంరాజు కుటుంబానికి అభినందనల వెల్లువ



కల్లూరు, జులై 08, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ మాదిరాజు అన్నం రాజు కుటుంబానికి అభినందనల పర్వం వెల్లువలా కొనసాగుతుంది. మాదిరాజు అన్నం రాజు, శైలజ దంపతుల కుమారుడు డాక్టర్ మాదిరాజు హర్ష. అమెరికాలో ట్రీంబో కంపెనీలో ఎన్విరాన్మెంటల్ అండ్ ఎనర్జీ మేనేజర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారం రోజుల క్రితం అమెరికా నుండి స్వగ్రామం పెద్దకోరుకొండి వచ్చారు. ఈ నెల 10వ తేదీన తిరిగి అమెరికా వెళ్ళనున్న నేపధ్యంలో సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు, పలువురు పుర ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదిరాజు అన్నం రాజు స్వగృహానికి ఆదివారం చేరుకుని కుటుంబ సభ్యులను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్సకట్ల బాలశౌరి, మచ్చా వెంకటేశ్వరరావు, వేమిరెడ్డి వెంకటరెడ్డి, పుర ప్రముఖులు నున్నా నాగార్జున, ఆర్ఎంపి వైద్యులు వెంకటేశ్వరరావు, గ్రామస్తులు నరసింహారావు, వెంకటి, కృష్ణయ్య, రంగయ్య తదితరులు డాక్టర్ హర్షను, మాదిరాజు అన్నంరాజులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అదే విధంగా మాదిరాజు అన్నం రాజు స్నేహితులు బత్తులపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కత్తి కృష్ణారెడ్డి, కల్లూరు పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ వెలుగు రిపోర్టర్ బొల్లం రామారావు, డాక్టర్ మాదిరాజు హర్షను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద కోరుకొండి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుర ప్రముఖులు మాట్లాడుతూ ఆది నుండి మాదిరాజు కుటుంబం నిరాడంబర జీవితాన్ని కొనసాగించారన్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారం కోసం కృషిచేయడంతో పాటు గ్రామాభివృద్ధికి నిరంతరం పాటుపడ్డారని తెలిపారు. మాదిరాజు కుటుంబం నుంచి డాక్టర్ మాదిరాజు హర్ష యూఎస్‌లో ప్రముఖ కంపెనీలో ఉద్యోగం చేయడం సంతోషకరం అన్నారు. డాక్టర్ హర్ష తాను చేస్తున్న వృత్తిని దైవంగా భావించి ఉన్నత లక్ష్యంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతూ అంచలంచెలుగా ఎదిగి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుని తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ స్వగ్రామానికి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాదిరాజు అన్నంరాజు, శైలజ దంపతులకు, డాక్టర్ మాదిరాజు హర్షలకు పూలబొకేలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

# ఉచిత సేవలు అందించడం అభినందనీయం

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి

తల్లాడ, జులై 08, ప్రభాతవార్త





డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సోమవారం ఇక్కడ కాంగ్రెస్ నాయకుడు రాయల రాము ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఎమ్మెల్యే రాగమయి వైద్యులతో కలిసి బీపీ చెక్ అప్ చేయించుకుని కంటి పరీక్ష చేయించుకున్నారు. అనంతరం రాగమయి మాట్లాడుతూ వైద్య వృత్తి అంటే ఎంతో గొప్పదని, సత్తుపల్లి నియోజకవర్గంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా వైద్యసేవలు అందించడమే తమ ధ్యేయం అని, ప్రతి గ్రామంలో వైద్య సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషిచేస్తామని, జిల్లా మంత్రుల సహాయంతో సత్తుపల్లి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వంద పడకల హాస్పటల్ ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తానని, తల్లాడ పిహెచ్‌సిని అప్‌గ్రేడ్ చేసి మరింత వైద్యసేవలందిస్తానని తెలిపారు. తల్లాడలో రాయల రాము ప్రజల కోసం వైద్యసేవలు అందించడం పెద్ద పెద్ద హాస్పటల్‌ను పిలిపించి ఈ ప్రాంత ప్రజలకు ఉచిత సేవలు అందించడం అభినందనీయం అని ఇదే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వారి పరిధిలో చేతనైనంత వరకు ప్రజలకు హెల్త్ క్యాంప్‌లు నిర్వహించాలని కోరారు. ఉచిత వైద్య సేవలు అందించేందుకు వచ్చిన వైద్యులకు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ కొండలరావు, దిరిశాల నరసింహారావు, తుమ్మలపల్లి రమేష్, రాయల నరసింహారావుతదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15లోగా లంకా సాగర్‌కు గోదావరి జలాలు తీసుకొస్తా

**ఈ ఏడాది ఆఖరుకల్లా వేంసూరులో మరో పామాయిల్ ప్రాజెక్టు నిర్మిస్తాం**

**పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో మంత్రి తుమ్మల**

సత్తుపల్లి, జూలై 08, ప్రభాతవార్త:





తన చిరకాల కోరికైన గోదావరి జలాలను ఈ ప్రాంత రైతాంగానికి తీసుకొచ్చి వారి భూములు సస్యశామలం చేద్దామనే కోరిక ఈ ఆ గస్టు 15లోపు లంకాసాగర్ ప్రాజెక్టుకు జలాలను తీసుకొస్తానని రాష్ట్ర వ్యవసాయ సహకార గిడ్డంగుల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. నియోజకవర్గ పరిధిలోని వేంసూరులో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పెట్రోల్ బంక్‌ను ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ ఎమ్మెల్సీ బసవరాజుల సారయ్యలతో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ వ్యవసాయమే ఆధారంగా పెట్టుకొని జీవిస్తున్న ఈ ప్రాంత రైతాంగానికి


సాగునీటి జలాలను గోదావరి నుండి రప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఆగస్టు నెలలో నీరు అ ందించి తీరుతానని ఈ సందర్భంగా అన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి వాణిజ్య పంటైన పామాయిల్ పంటను పండించడానికి ప్రభుత్వం వివిధ రకాలుగా ప్రోత్సహిస్తుందన్నారు. రైతులు పండించిన పంటలు అందుబాటులో ఉండే విధంగా ఈ ఏడాది ఆఖరు నాటికి అధునాతన టెక్నాలజీతో వేంసూరులో మరో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మిస్తున్నామని ఈ సందర్భంగా తుమ్మల అన్నారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా రైతులకు రూ. 2లక్షల రుణ మాఫీ ఆగస్టు 15వ తేదీ లోగా రూ. 31 వేల కోట్లు ప్రభుత్వం చెల్లించడానికి సిద్దంగా ఉందని ఈ సందర్భంగా తుమ్మల అన్నారు. అదే విధంగా వేంసూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆదర్శవంతంగా తీర్చి దిద్దడానికి ప్రభుత్వం మరియు నాబార్డ్ తరుపు నుండి ఎన్ని నిధులైనా ఇవ్వడానికి సిద్దంగా ఉన్నామని మంత్రి తుమ్మల అన్నారు. ఖమ్మం నుండి దేవరపల్లి వరకు నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే సత్తుపల్లి టూ వేంసూరు వైపు వెళ్లే ప్రధాన రహదారికి వేంసూరు మరియు లింగాల వద్ద రెండు ఎగ్జిట్‌లు, రెండు సర్వీస్ రోడ్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో మంజూరు చేయించినందుకు గాను వేంసూరు మండలానికి చెందిన బండి గురునాథరెడ్డి వెల్లి జగన్మోహన్‌రావు, వేంసూరు మాజీ సర్పంచ్ ఫైజుద్దీన్, ఎంపిపి పగట్ల వెంటేశ్వరరావు,

వేంసూరు పీఏసీఎస్ అధ్యక్షులు తక్కెలపాటి గోపాలకృష్ణ తదితర రైతులు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొడ్డాపాటి వెంకటేశ్వరరావు, డిసివో కుర్షిద్, డిసిసిబి సీఈవో రెహమాన్, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, గ్రీన్ ఫీల్డ్ సీనియర్ ఇంజనీర్ రఘునందన్, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## 9న తల్లాడలో పీర్ల చావిడి దర్గా ప్రారంభం



తల్లాడ, జులై 08, ప్రభాతవార్త

తల్లాడలో పాత తహశీల్దార్ కార్యాలయం సమీపంలో పీర్ల పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన పీర్ల చావిడి దర్గా ప్రారంభానికి సిద్ధమైంది. ఈ నెల 9వ తేదీన దర్గా ప్రారంభించనున్న నేపథ్యంలో సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఏటా ముస్లిం సోదరులు పీర్ల పండుగను ఎంతో కన్నుల పండుగగా వైభవంగా జరుపుకుంటారని కమిటీ సభ్యులు తెలిపారు. తల్లాడతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## గ్రంథాలయ భవనానికి రూ. 25 లక్షలు మంజూరు చేయాలి



తల్లాడ, జులై 08, ప్రభాతవార్త

మండల పరిధిలోని మల్లారం గ్రామంలో గ్రంథాలయ భవనానికి రూ. 25 లక్షలు మంజూరు చేయాలని ఎంపి రామసహాయం రఘురామిరెడ్డిని మల్లారం మాజీ సర్పంచ్ ఎర్రి నరసింహారావు కోరారు. సోమవారం ఖమ్మంలో కలిసి వినతపత్రం అందజేశారు. మల్లవరం గ్రామంలో ఎంతో మంది నిరుద్యోగులు అవకాశాల్లేక ఆందోళనలో ఉన్నారని, దాదాపు వంద మందికి పైగా వివిధ శాఖల్లో ఉద్యోగాలు చేస్తున్నారని, వారి ప్రేరణతో ముందుకు సాగడం కోసం మల్లవరంలో గ్రంథాలయం ఆవశ్యకత ఎంతైనా ఉందని గుర్తు చేయగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. నరసింహారావు వెంట భూక్యా అంజయ్య పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలి...

కామేపల్లి, జూలై 8 ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరునాయక్ కోరారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌ను జాక్టో, యుఎస్‌పిసి ఆధ్వర్యంలో సోమవారం కలిసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. అనంతరం వీరునాయక్ మాట్లాడుతూ.... ఇటీవల జరిగిన ఉపాధ్యాయ బదిలీలలో బదిలీ అయిన ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు నిబంధనలు సడలించి వారిని రిలీవ్ చేయాలని, డీఎస్సీ 2000, 2001, 2002లో అన్ ట్రెండ్‌గా ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులకు హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా నియామకం పొందిన తేదీ నుండి సర్వీస్ పరిగణలోకి తీసుకొని వారికి పదోన్నతులు కల్పించాలని, జీవో 317ద్వారా సర్దుబాటు అయిన ఉపాధ్యాయులకు వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని కోరారు. బాషా పండితులు వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు మిగిలిన ఉపాధ్యాయులకు కల్పించాలని మ్యూచువల్ ట్రాన్స్‌ఫర్‌లో వచ్చిన ఉపాధ్యాయులకు బదిలీలు అవకాశం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాక్టో చైర్మన్ సదానందగౌడ్, యుఎస్‌పీసీ చైర్మన్ చావా రవి, టీఎస్ టీటీఎఫ్ జిల్లా నాయకులు సీతారాం, వీరన్న, బాసు తదితరులు పాల్గొన్నారు.

## నాగిలిగొండ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్‌గా పదిమల

*చింతకాని, జూలై 8, ప్రభాతవార్త :*




మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామ శ్రీ సీతారామచంద్రస్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్‌గా నాగిలిగొండ మాజీ ఎంపీటీసీ పదిమల వెంకటనర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. వైస్ చైర్మన్ గడ్డం రామారావు, కమిటీ సభ్యులుగా వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మద్దిన్ని రాము, పదిలోజు రామకృష్ణ, సత్తెనపల్లి గోపి, కొనకంచి నర్సయ్య, పందిచిన్న కృష్ణయ్య, షక్ర్ ఫకీర్, చాట్ల సురేష్, ఇమ్మడి సత్యనారాయణలను గ్రామస్తుల సమక్షంలో ఎన్నుకున్నారు. అనంతరం నూతన చైర్మన్‌గా ఎన్నికైన పదిమల వెంకటనర్సయ్య మాట్లాడుతూ... గ్రామస్తులు మాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేవాలయ అభివృద్ధికి, గ్రామ అభివృద్ధికి దృఢ నిశ్చయంతో కమిటీ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో తన వంతుగా తోడ్పాటు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. చైర్మన్‌గా ఎన్నికకు కృషి చేసిన గ్రామ పెద్దలకు,న కమిటీ సభ్యులకు కృతజ్ఞతలకు తెలిపారు.

## వీధి వ్యాపారులకు గొడుగులు పంపిణీ




*వైరా,జులై08,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జీఎస్టీ కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు పుట్టినరోజును పురస్కరించుకొని కొత్త బస్టాండ్ సెంటర్‌లో పండ్లు, కూరగాయల అమ్ముకుంటున్న వీధి వ్యాపారులకు మూడు గొడుగులను అందించారు. అనంతరం లయన్స్ ఐ హాస్పిటల్‌లో పుట్టినరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ పుట్టినరోజులు పెళ్లిరోజులు సేవా కార్యక్రమాల మధ్య ఘనంగా నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా లయన్స్‌క్లబ్ నూతన అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, కోశాధికారి మరికంటి రాంగోపాల్, జోన్ చైర్మన్‌లు పెనుగొండ ఉపేందర్‌రావు, వుంద్రు వరలక్ష్మి, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటిప్రభాకర్‌రావు, క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కొల్లారాంబాబు, తాటికొండ రాము, జాలా మహాలక్ష్మి, దాసు, చెరుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి నారుమడులను ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసుకోవాలి...

*కామేపల్లి, జూలై 8 ప్రభాతవార్త:*



కొండాయిగూడెం గ్రామ రెవిన్యూ పరిధిలో క్షేత్రస్థాయిలో ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాసరావు సోమవారం పర్యటించి వివిధ పంటలను పరిశీలించారు. మిర్చి నారుమడులు వేసుకునే రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు.మిర్చి నారుమడులు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేయాలని కోరారు.అదే విధంగా విత్తనాలు విత్తిన, 6-9రోజులకు కాఫర్ ఆక్సిక్లోరైడ్‌ను 3గ్రాములు 1లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి వ్యవసాయ విస్తరణాధికారి షేక్ మున్ని, రైతులు బాలకృష్ణ, సక్రాం, బాలు తదితరులు పాల్గొన్నారు.

## గుడిపూడి కి సన్మానం

*కామేపల్లి, జూలై 8 ప్రభాతవార్త:*

గత 12సంవత్సరాలుగా గరిడేపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఖమ్మం అర్బన్ మండలంకు బదిలీ అయిన గుడిపూడి శ్రీనివాసరావును ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, మండల నోడల్ అధికారి బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ.... గుడిపూడి విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చడంలో విశేష కృషి చేశారని, ఘనంగా సత్కరించారు. విద్యార్థులందరికీ భోజనం ప్లేట్లు అందించారు.ఈ కార్యక్రమంలో బానోత్ మంగమ్మ, దారావత్ రాంజీ నాయక్, బోడ రాంజీ నాయక్, యువజన నాయకులు బోడ రాజేష్, ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు జె.దేవాసింగ్, టి.పవన్, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులకు న్యాయం చేయాలి



*బోనకల్, జులై 08, ప్రభాతవార్త*

పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉన్న రైతుల పేరిట ధరణిలో భూమి నమోదు కాకుండా నారాయణపురం, రావినూతల రెవెన్యూ పరిధిలో ఎలాంటి ఆధారాలు లేని కొంతమంది రైతులు పేరిట అదే సర్వే నెంబర్లతో భూమి నమోదు అయింది. ఫలితంగా నిజమైన పట్టాదారుడు తన పేరిట ధరణిలో పేరు నమోదు కాకపోవడంతో అనేక మార్లు రెవన్యూ అధికారులకు వినతి పత్రాలు అందించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి పర్యవేక్షణకు వచ్చిన ఆర్డీఓను గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ పంతులు, రైతు సంఘం నాయకులు చేబ్రోలు నర్సింహారావు, సిఐటియు నాయకులు, గుగులోత్ నరేష్‌లు కలిసి న్యాయం చేయాలని పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులకు న్యాయం చేయాలని విన్నవించారు. స్పందించిన ఆర్డీఓ పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులకు న్యాయం చేయాలని, తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## టిడిపి విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న నియోజకవర్గ నేతలు

*బోనకల్, జులై 08, ప్రభాతవార్త*



ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలిసారి హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఆదివారం చంద్రబాబు నాయుడు నివాసం నుంచి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలో తెలంగాణ తెలుగు దేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామనాథంతో పాటు మధిర నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చంద్రబాబుకు రామనాథం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ట్రస్ట్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు, బోనకల్, మధిర, మండలాధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, మార్నీడు పుల్లారావు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు ఎలమంచిలి శివ, మధిర ఇన్‌ఛార్జి అనుమోలు సతీష్, యడ్లపల్లి వరుణ్, ముదిగొండ మండలాధ్యక్షులు కనపర్తి వీరబాబు, బోనకల్ నాయకులు వట్టికొండ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

*ఎర్రుపాలెం, జూలై 8, ప్రభాతవార్త :*

ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో గ్రామ పెద్దలు బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. వైఎస్ఆర్ పేదలకు చేసిన సంక్షేమ పతకాల గుఇరంచి వివరించి ఇలాంటి గొప్ప నాయకుడు జయంతి చేసుకోవడం గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అద్యక్షులు బొగ్గుల శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, బిసిపల్లి కృష్ణారెడ్డి, మేకల రమేష్, వేముల వెంకటేశ్వరరావు, వెన్నపూస వెంకటరెడ్డి, బాబు చాట్‌రాజుపల్లి సత్యనారాయణ, వేణు రమేష్, నాగేశ్వరరావు, కూడెల్లి నాగేశ్వరరావు, సీతారంరెడ్డి, ఆవులూరి శ్రీనివాసరెడ్డి, అనూష్‌రెడ్డి, కంటు కృష్ణ, కొరకుప్పల వెంకయ్య, వివిధ హోదాలలో ఉన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## రైతుల హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



*నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కమిటీల పేరుతో తీవ్ర జాప్యం చేసో ందని నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ తీవ్రంగా ధ్వజమెత్తారు. రైతాంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బిజేపి కిసాన్‌మోర్చా నాయకుల బృందం సోమవారం స్థానిక మండల తహసీల్దార్ కే.గౌరీశంకర్‌కు వినతిపత్రం అందచేసారు. అనంతరం, పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెలరోజులు కావస్తున్నా నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా పథకం అమలు చేయలేదని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా రూ.2లక్షల రుణ మాఫీ అమలు చేయలేదన్నారు. కౌలు రైతులకు ఏడాదికి రూ.15వేలు ఆర్థిక సహకారం అందించాలని ఆయన చెప్పారు. వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీ మేరకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కిసాన్‌మోర్చా అధ్యక్షుడు మన్నె రాధాకృష్ణ, మండల బిజేపి మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, మండల బిజేపి నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం, ఇస్లావత్ నాగేశ్వరరావు, బాజా రామకృష్ణ, ధారవత్ వీరునాయక్, అడపాల శ్రీనివాస్, పిట్టల సూరిబాబు, కాళంగి వెంకటేశ్వర్లు, సూరేపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

*నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త:*



2024-25 విద్యా సంవత్సరంకు గాను నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు అతిథి అధ్యాపకుల పోస్టుల కోసం ధరఖాస్తులు చేసుకోవాలని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. సోమవారం స్థానిక విలేకరులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టులలో ఒక్కొక్కటి చొప్పున ఖాళీలు ఉన్నాయని ఆమె చెప్పారు. సంభందిత సబ్జెక్టులల్లో పిజిలో ఎస్సీ,ఎస్టీలకు 50శాతం, ఇతరులకు 55శాతం మార్కులు కల్గి ఉండాలని ఆమె చెప్పారు. నెట్, స్లెట్,నెట్, పిహెచ్‌డి, బోధనానుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని ఆమె చెప్పారు. బయోడేట, విద్యార్హత, కుల ధృవీకరణ, ఇతర సర్టిఫికెట్‌లతో పూర్తి చేసిన ధరఖాస్తు ఫారంలను ఈ నెల 10వ తేదీ లోపు నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందచేయాలని ఆమె తెలిపారు.

## ఘనంగా వైఎస్సార్ పుట్టినరోజు వేడుకలు

*నేలకొండపల్లి, జూలై 8 ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆంధ్రప్రధేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు మండల వైఎస్సార్‌సిపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎస్సార్ సెంటర్ లోని వైఎస్ఆర్ విగ్రహంకు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వైఎస్సార్‌సిపి కమిటి మాజీ అధ్యక్షుడు నకిరికంటి సూర్యనారాయణ, వైఎస్సార్‌సిపి బిసిసెల్ మండల మాజీ అధ్యక్షుడు బోయిన ఉపేందర్, పలువురు వైఎస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ 'నో' ఎస్పీ

**-ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో బ్రేక్**
**-పరోక్ష ఫిర్యాదులకు ప్రత్యక్ష పరిష్కారాలపై ఆసక్తిగా ఎదురుచూపులు**
**-పునఃరుద్ధరించాలని వేడుకుంటున్న ఏజెన్సీ వాసులు**



గత ఎస్పీ డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

**సారపాక, ప్రభాతవార్త :**

ప్రతి నెల 01వ తేదీన జిల్లా పోలీసు బాస్ నిర్వహించే డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన చర్ల, ఆళ్ళపల్లి, గుండాల, కరకగూడెంలోని ఆదివాసీలకు ఏదైనా సమస్య వస్తే తమ గోడు వెల్లబుచ్చుకోవడానికి పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కాలంటే జంకుతుంటారు. ఎందుకంటే ఇన్‌ఫార్మర్ నెపంతో ఏదైనా అపాయం సంబవిస్తుందోనని, అటువంటి తరుణంలో వారికి డయల్ యువర్ ఎస్పీ వరంగా మారింది. డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం నిర్వహించే కార్యక్రమంలో ఎస్పీగా డా. వినీత్ .జీ హయాంలో ఎన్నో మారుమూల ఏజెన్సీ వాసుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. సత్వర పరిష్కారం చూపడంలో సఫలమయ్యారు. దీంతో మారుమూల ఏజెన్సీ ప్రాంత వాసుల హృదయాల్లో పోలీసు శాఖ సముచిత స్థానం ఏర్పాటు చేసుకోగలిగింది. ప్రధానంగా కొందరు విద్యార్థులు తమకు కళాశాలకు వెళ్ళడానికి భద్రాచలం పట్టణానికి రావాలంటే కష్టతరంగా మారిందని డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమంలో ఎస్పీకు విన్నవించగా బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా కొన్ని సందర్భాల్లో మహిళలు సైతం తమ సమస్యలపై వారి వారి మండలాల్లోని పోలీసు స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేయాలంటే అసౌకర్యంగా భావిస్తుంటారు. అటువంటి వారికి డయల్ యువర్ ఎస్పీ ఎంతో ఉపయోగకరం. ఇలా చెప్తూ పోతే ఎన్నో ... కానీ అటువంటి మహోన్నత కార్యక్రమానికి ఎలక్షన్ కోడ్ పుణ్యమా అంటూ బ్రేక్ పడింది. ఏజెన్సీలో ఎన్నికలు సజావుగా సాగేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం బీజీగా ఉండడంతో డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం మూలనపడింది.

**-పరోక్ష ఫిర్యాదులకు ప్రత్యక్ష పరిష్కారాలపై ఆసక్తిగా ఎదురుచూపులు**

తమ సమస్యలను పరోక్షంగా విన్నవించి ప్రత్యేకంగా పరిష్కర మార్గం చూపే డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం కోసం ఏజెన్సీ వాసులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. "హలో నేను ఎస్పీని మాట్లాడుతున్నా..." అనే స్వరం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డయల్ యువర్ ఎస్పీ ద్వారా ఫిర్యాదు విషయంలో ఖచ్చితమైన న్యాయం జరుగుతుందని భావిస్తూ, ఫిర్యాదులను జిల్లా పోలీసు బాస్ దృష్టికి తీసుకుని వెళ్ళడం ద్వారా మండల స్థాయి ఎస్‌హెచ్‌వోలు సైతం వెంటనే స్పందిస్తారని ప్రగాఢ నమ్మకం. ఇకనైనా జిల్లా పోలీసు బాస్ డబుల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని పునరుద్దరించాలని జిల్లా వాసులు కోరుతున్నారు.



## కేంద్ర విధానాలతో వ్యవసాయ రంగం కుదేలు

**-వ్యవసాయ రంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి**
**-రైతు భరోసా కనీసం 15 ఎకరాల రైతులకు వర్తింపచేయాలి**
**-సీపీఐ అనుబంధ రైతు సంఘం రెండవ మహాసభలో మాట్లాడిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

బీజేపీ, బీఆర్ఎస్ విధానాల వల్ల దేశంలో, రాష్ట్రంలో వ్యవసాయ రంగం కుదేలైందని, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని ఒక పరిశ్రమగా గుర్తించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ అనుబంధం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) భద్రాద్రికొత్తగూడెం జిల్లా రెండవ మహాసభ దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలోని వీవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా ఏఐకేఎస్ జెండాను ఎగురవేశారు. ముత్యాల విశ్వనాథం, రావులపల్లి రవికుమార్, కిలిమి ఎల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మహాసభలో కూనంనేని పాల్గొని మాట్లాడుతూ .. బీజేపీ ప్రభుత్వం నల్లచట్టాలను తీసుకుని వచ్చి వ్యవసాయాన్ని కార్పొరేట్ రంగం చేతిల్లో పెట్టేందుకు కుట్రలు పన్నిందని ఆయన దుయ్యబటారు. బీజేపీ రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు వీరోచిత పోరాటాలు చేశారని, ఈ పోరాటం దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతుల ప్రయోజనాల కోసం తాయిలాలు ఇస్తున్నామంటూ నరేంద్రమోడీ రైతులను అవహేళణ చేయడం సరైంది కాదని, ఎవరి సొమ్ము ఎవరు ఎవరికి ఇస్తున్నారో తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. రైతు రుణమాఫీ చేసేందుకు చేతులు రాని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రాయితీలను ప్రకటించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రైతులకు విస్మరించే ఏ నాయకుడు అయినా అధికారం కోల్పోక తప్పదని, గత పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు బీజేపీ నడ్డి విరిచారని, రాష్ట్రంలో ఒంటెద్దుపోకడ పోయిన కేసిఆర్‌ను ఇంటికి పంపించారని కూనంనేని ఎద్దేవా చేశారు. దేశవ్యాప్త వ్యవసాయ రంగంలో డా.స్వామినాథన్ సిఫార్సు కమిషన్ అమలు చేయాలని, అప్పుడే రైతాంగానికి లాభం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కౌలు రైతులకు మేలుజరిగేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ.పద్మ, ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా, ఏపూరి బ్రహ్మం, సంద్ర నరేంద్రకుమార్, నారటి ప్రసాద్, కల్లూరి వెంకటేశ్వరరావు, సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మికుమారి, దలిగంటి శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, దుమ్ముగూడెం మండల నాయకులు బొల్లోజు వేణు, తాటిపూడి రమేష్, అమరవాది శంకర్, పాయం ఎర్రయ్య, తాతాజీ, నూపతిరుపతిరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పట్టుబడ్డ పేకాట రాయుళ్ళు

**11 లక్షల పైచిలుకు నగదు పట్టివేత**
**మూడు కార్లు. 10 మొబైల్‌ఫోన్లు స్వాధీనం**
**ఖానాపురం హవేలీ, టాస్క్ ఫోర్స్ దాడులు**
**10 మంది అరెస్ట్ పోలీస్ స్టేషన్ తరలింపు**

**క్రైమ్ ఖమ్మం, జులై 8, ప్రభాతవార్త :**

జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సోమవారం విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ ఖానాపురం హవేలీ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో పేకాట రాయుళ్లు పట్టుబడ్డారు. ఖమ్మం జిల్లా, ఖమ్మం నగరంలోని సాయి నగర్ చేరుకుమల్లి శ్రీనివాస్ ఇంట్లో పేకాడుతున్న పది మందిని ఆరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పేకాడుతున్న వారిని అదుపులో తీసుకోవాలన్న పోలీస్ కమీషనర్ ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ ఏసిపి మల్లయ్య, నగర ఏసిపి రమణమూర్తి పర్యవేక్షణలో ఈ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 11 లక్షల 30 వేల 670 నగదు, మూడు కార్లు, 10 మొబైల్ ఫోన్లు పట్టుకున్నారు. పోలీసులు నిర్వహించిన దాడుల్లో చెరుకుమల్లి శ్రీనివాస రావు, కోలేటి ఓం ప్రకాష్, ఊరుకొండ ధనం జయ్, లకావత్ బాబు, ఆటో డ్రైవర్ షేక్ హుస్సేన్, దాట్ల జగన్నాథం, వంగూరి శ్రీనివా సరావు, అల్లం రమేష్, రియల్ ఎస్టేట్ వ్యాపా రి బోడ రవికుమార్ ఉన్నారు. చట్ట వ్యవతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ ఏకంగా ఇంట్లో స్థావరం ఏర్పాటు చేసుకొని పెద్ద ఎత్తున పేకాట ఆడుతున్న నేరంగా పరిగణిస్తూ అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై సెక్షన్ త్రీ నాట్ ఫోర్ ఆఫ్ తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఖానాపురం హవేలీ సిఐ, ఆర్ భాను ప్రకాష్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## వరదల సమయంలో విద్యుత్ అంతరాయం తలెత్త వద్దు



**-ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి**
**-టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్‌రెడ్డి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

వదర సమయంలో విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని టీజీ ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్ణాటి వరుణ్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక అధికారులు, విద్యుత్ అధికారులతో కలిసి విస్తా కాంప్లెక్స్ వద్ద పరిస్థితిలను స్వయంగా పరిశీలించారు. అనంతరం భద్రాచలం విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి విపత్తు ఎదురైనా విద్యుత్ అంతరాయం తలెత్తకుండా చూసుకోవాలని, రాత్రింబవళ్ళు అధికారులు అప్రమత్తంగా ఉంటూ భద్రాచలం వచ్చే పర్యాటకులకు, విద్యుత్ వినియోగదారులకు అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం అవసరమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను, విద్యుత్ పోల్స్‌లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. గోదావరి పరివాహ ప్రాంతాల్లోని గ్రామాలు చీకటితో లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. భద్రాచలం డివిజన్ పరిధిలోని పర్ణశాల విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలించారు. వరదలకు ముంపుకు గురయ్యే పర్ణశాల సబ్‌స్టేషన్‌ను అక్కడి నుంచి తరలించి వరద ముంపు లేని ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇప్పటికే రెవెన్యూ అధికారులు ఇందుకోసం ప్రత్యేక స్థలం చూపించినందున అక్కడికి మార్చాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గత ఏడాది వరదల సమయంలో తీసుకున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎండీకు వివరించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా భద్రాచలం ఎన్‌పీడీసీఎల్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఈ భీకామ్ సింగ్, డీఈలు జీవన్‌కుమార్, నందయ్య, ఏడీఈలు, ఏఈలు, భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల తహసిల్దార్‌లు పాల్గొన్నారు.

## పట్టణంలో మావోయిస్టుల క్రూరత్వం అంటూ వెలసిన పోస్టర్‌లు

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త ::**



భద్రాచలం పట్టణంలోని కూరగాయల మార్కెట్, గొల్ల బజార్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెయిన్ ఎంట్రెన్స్ ఇరువైపున గల గోడలపై మావోయిస్టుకు వ్యతిరేకంగా సోమవారం వాల్‌పోస్టర్‌లు దర్శనమిచ్చాయి. మావోయిస్టుల హింసకు అమాయక ఆదివాసీ యువకుడు బలి అని, ఏప్రిల్ 20న పటేల్వార ముత్వెండి గ్రామ గంగలూరు పోలీసు స్టేషర్ పరిధికి చెందిన 18 ఏళ్ల వయస్సున్న గడియ అనే యువకుడు అటవీ ఉత్పత్తుల కోసం అడవికి వెళ్లి తిరిగిరాని లోకాలని వెళ్ళాడని, మావోయిస్టులు అమర్చిన ప్రెషర్ ఐఈడీ పేలి అక్కడిక్కడే మృతిచెందాడని, ఈ దురహంకార దుశ్చర్యకు కారకులు మావోయిస్టులు కాదా .... ఆదివాసీల అండతో బ్రతుకు ఆదివాసీలను బలి తీసుకుంటుంది ఎవరు ? గడియ కుటుంబాన్ని అంధకారం చేసింది ఎవరు ? ఒక్క మావోయిస్టు చనిపోతే రాధంతం చేసే ప్రజాసంఘాలు నేడు మౌనం ఎందుకు ? అంటూ ఆ వాల్‌పోస్టర్‌లో పేర్కొని ఉంది.